RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 204 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శనివారం
26, నవంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## అరవింద్ కేజ్రీవాల్ హత్యకు బిజెపి కుట్ర

- మనీష్ సిసోడియా సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,నవంబర్, 25 (ప్రజామంటలు): ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను హత్యచేసేందుకు బిజెపి కుట్ర పన్నుతోందంటూ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు.కేజీవ్రాల్ భద్రతపై తనకు ఆందోళనగా ఉందని అన్నారు.

మిగతా... 2లో



## అటవీ అధికారులు, సిబ్బందికి పోలీసుల భరోసా

- వారికి అండగా రంగంలోకి పోలీస్ యంత్రాంగం
- అధికారులతో సమీక్షలో ఆదేశాలు ఇచ్చిన డిజిపి
- ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్‌లో స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్,నవంబర్, 25 (ప్రజామంటలు): అటవీ అధికారులు,సిబ్బందికి మద్దతుగా నిలవాలని, భరోసా కల్పించాలని పోలీసులను డీజీపీ మహేందర్ రెడ్డి అదేశించారు. కొత్తగూడెం లాంటి సంఘటలను పునరావృతం కాకుండా చూడాలని సూచించారు .అటవీశాఖ, క్షేత్ర స్థాయి సిబ్బంది సమస్యలపై అటవీ సంరక్షణ ప్రధాన అధికారి డో్బ్రియల్‌తో కలిసి డీజీపీ మహేందర్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులు,ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పరిధిలోని చీఫ్ కన్జర్వేటర్లు, జిల్లా అటవీ అధికారులతో స్వయంగా సమావేశం

మిగతా... 2లో



## విశ్వనగరంగా హైదరాబాద్

- మౌలిక వసతుల కల్పనకు నగరంలో పెద్దపీట
- ట్రాఫిక్ సమస్యలు లేకుండా రోడ్లు,ఫ్లై ఓవర్లు
- ఎస్సార్‌డీపీ ప్రోగ్రామ్ కేసీఆర్ మానస పుత్రిక
- శిల్పా లే ఔట్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో కేటీఆర్

హైదరాబాద్,నవంబర్, 25 (ప్రజామంటలు): నగరాన్ని భారతదేశంలో నెంబర్ వన్‌గా నిలబెట్టాలనేది సీఎం కేసీఆర్ సంకల్పం,ఆలోచన అని రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు.అందుకు అనుగుణంగా నగరంలో మౌళికవసతులు పెరుగుతున్నాయని అన్నారు.అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని అన్నారు.ఎస్సార్‌డీపీ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన శిల్పా లే అవుట్ ఫ్లై ఓవర్‌ను మంత్రి శుక్రవారం ప్రారంభించాక..అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.ఎస్సార్‌డీపీ ప్రోగ్రామ్ ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక అన్నారు.'ముఖ్యమంత్రి ఆలోచనల్లో నుంచి 2014లోనే హైదరాబాద్ అనే మహానగరం దినదిన ప్రవర్ధమానమవుతూ బ్రహ్మాండంగా విస్తరిస్తూ దేశంలోనే కాదు..ప్రపంచంలోనే ఒక మంచి విశ్వనగరంగా ఎదిగే అన్ని హంగులు కలిగి ఉన్న నగరం.ఇక్కడ ప్రజ అవసరాల కు, నగర విస్తరణకు, ఇక్కడ పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలని ఆలోచనతో సీఎం నడుం బిగించి

మిగతా... 2లో

## గ్రూప్-4 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి



- నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త
- సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తామన్న మంత్రి హరీష్

హైదరాబాద్,నవంబర్, 25 (ప్రజామంటలు): నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్రూప్-4 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది. 9,168 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనున్నది. ఈ మేరకు పోస్టుల భర్తీకి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రూ.9,168 గ్రూప్-4 పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పోస్టులను భర్తీ చేస్తున్నట్లు

మిగతా... 2లో

## స్పేస్ టెక్ క్యాపిటల్‌గా హైదరాబాద్

- స్కై రూట్ ఏరోస్పేస్ అభినందన సభలో కేటీఆర్



హైదరాబాద్,నవంబర్, 25 (ప్రజామంటలు): తెలంగాణలో సమీకృత రాకెట్ డిజైన్, తయారీ, పరీక్షా కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రైవేట్ రంగంలో రాకెట్‌ను విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రయోగించిన హైదరాబాద్ కంపెనీ స్కై రూట్ ఏరోస్పేస్ అభినందన సభలో కేటీఆర్ ఈ మేరకు ప్రకటించారు. హైదరాబాద్ కేంద్రంగా తమ కంపెనీ అంతరిక్షంలో మొదటి ప్రయత్నంలోనే విజయవంతంగా రాకెట్‌ను ప్రయోగించి చరిత్ర

మిగతా... 2లో

## కుటుంబ పాలనను అంతమొందించడమే లక్ష్యం

- బిజెపితోనే తెలంగాణలో మార్పు సాధ్యం
- టిఆర్ఎస్ బరితెగించి అధికార దుర్వినియోగం
- మర్రి శశిధర్ రెడ్డి రాకతో పార్టీ మరింత బలోపేతం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,బండి సంజయ్‌ల వ్యాఖ్య
- బిజెపి కండువా కప్పుకున్న మర్రి శశిధర్ రెడ్డి
- కేంద్ర మంత్రుల సమక్షంలో పార్టీలో చేరిక



న్యూఢిల్లీ,నవంబర్, 25 (ప్రజామంటలు): బీజేపీతోనే తెలంగాణలో మార్పు సాధ్యమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.కుటుంబ పాలన,అహంకార పూరిత పాలన పోవాలని తెలంగాణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు.టీఆర్ఎస్ బరితెగించి అధికార దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. మర్రిశశిధర్ రెడ్డి బీజేపీ పార్టీలోకి చేరిన అనంతరం మాట్లాడిన ఆయన..మర్రి బీజేపీలోకి రావడం తెలంగాణలో..పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని అన్నారు.శశిధర్ రెడ్డితో కలిసి తాము పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. కల్వకుంట్ల కుటుంబమే తెలంగాణకు దిక్కు అనేలా పాలన నడుస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి ఆగిపోయిందని ఆయన విమర్శించారు. తన కుటుంబాన్ని, ప్రభుత్వాన్ని కాపాడుకోవడంపైనే కేసీఆర్ దృష్టి పెట్టారన్నారు. అందుకే బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని కల్వకుంట్ల కుటుంబం బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీ దుందుడుకు విధానాలతో తన గోతిని తానే తవ్వుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు

మిగతా... 2లో

## దేశ చరిత్రను వక్రీకరించారు

- లచిత్ బర్ఫుకాన్ 400 జయంతి వేడుకల్లో మోడీ



న్యూఢిల్లీ,నవంబర్, 25 (ప్రజామంటలు): స్వాతంత్ర్యం తర్వాత కూడా కొందరు కుట్రపూరిత చరిత్రను బోధించారని ప్రధాని మోడీ అన్నారు.దేశం వలసవాదాన్ని విడిచిపెట్టి వారసత్వంతో గర్వంగా ఉందని చెప్పారు.ఢిల్లీలో జరిగిన లచిత్ బర్ఫుకాన్ 400 జయంతి వేడుకల్లో మోడీ పాల్గొన్నారు.లచిత్ బర్ఫుకాన్ 400వ జయంతి సందర్భంగా ఆ పరాక్రమశాలికి నమస్కరిస్తున్నామని అన్నారు. అస్సాం సంస్కృతిని పరిరక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని మోడీ తెలిపారు.అంతకుముందు అసోం సీఎంతో కలిసి ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. సాంస్కృతిక వేడుకలు జరుపుకోవటమే కాదు చారిత్రక నాయకులను స్మరించుకుం టున్నామని మోడీ చెప్పారు.కార్యక్రమంలో కేంద్రమంత్రి సద్బానంద్ సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

## పానీపూరి ప్రమాదం

- అంటువ్యాధులు వస్తాయి: హెల్త్ డైరెక్టర్

హైదరాబాద్,నవంబర్, 25 (ప్రజామంటలు): తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ కాలంలో పానీపూరి తినడం చాలా ప్రమాదమని చెప్పారు.రాష్ట్రంలో చాలామంది టైఫాయిడ్‌తో బాధపడుతున్నారని,పానీపూరి తినడంవల్లే ఎక్కువమంది జ్వరాలబారిన పడుతున్నట్లు పరిశీలనలో తేలిందని చెప్పారు.

మిగతా... 2లో



## పోడు వ్యవసాయం పేర నరమేధానికి కారణం ఓట్ల రాజకీయమా?



5లో




## కొత్త సభ్యులతో నూతన స్వయం సహాయక బృందాలు

- అధికారులను ఆదేశించిన సిఎస్ సోమేశ్ కుమార్

హైదరాబాద్,నవంబర్, 25 (ప్రజామంటలు): రాష్ట్రంలో కొత్త సభ్యులతో నూతన స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలలో గ్రూపుల్లో చేరని సభ్యులను గుర్తించి కొత్త గ్రూపులు ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్రంలో స్వయం సహాయక బృందాల పనితీరుపై బీఆర్ కేఆర్ భవన్లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐటి,పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి రఘునందన్ రావ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు

మిగతా... 2లో

## ప్రజానాడి




## వ్యవసాయోత్పత్తుల్లో దూసుకుపోతున్న తెలంగాణ

- సాగునీటి వసతితో పెరుగుతున్న దిగుబడులు
- ధాన్యం నిల్వ చేసుకునేందుకు గోదాంల నిర్మాణం
- జింకలతండాలో గోదాంలను ప్రారంభించిన మంత్రులు



ఖమ్మం,నవంబర్, 25 (ప్రజామంటలు): ఉత్తరాదిలో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పడిపోతుంటే.. తెలంగాణలో మాత్రం రాకెట్ వేగంతో పెరుగుతున్నా యని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఖమ్మం నియోజక వర్గం జింకల తండాలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్‌తో కలిసి నూతన గోదాములను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా గోదాములు

మిగతా... 2లో

## ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో బెయిల్ పిటిషన్

- ముగ్గురు నిందితుల బెయిల్‌పై నేడు విచారించనున్న కోర్టు
- ముగ్గురి జ్యూడిషియల్ రిమాండ్ 9 వరకు పొడిగించిన ఎసిబి కోర్టు



హైదరాబాద్,నవంబర్, 25 (ప్రజామంటలు): ఫాంహౌస్ కేసుకు సంబంధించి జ్యూడీషియల్ రిమాండ్‌లో ఉన్న ముగ్గురు నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటికే బెయిల్ కోసం ఏసీబీ కోర్టులో పిటిషన్ వేయగా.. న్యాయమూర్తి దాన్ని తిరస్కరించారు. దీంతో ఏసీబీ కోర్టు

మిగతా... 2లో

## అటవీ అధికారులు, సిబ్బందికి
# పోలీసుల భరోసా

(మొదటి పేజీ తరువాయి)

కావాలని పోలీస్ కమిషనర్లు,జిల్లాల ఎస్పీలకు సూచించారు.వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు.డీఎస్పీలు,సీఐలు,ఎస్ఐలు కూడా తమ పరిధిలోని అటవీ అధికారులతో సమావేశం కావాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల రక్షణ,భద్రతకు ప్రాధాన్యత నివ్వాలని అధికారులకు సూచిం చారు.ఇదిలా ఉండగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన అటవీ అధికారి హత్యతో అటవీ అధికారుల్లో భయాం దోళలు నెలకొన్నాయి. పోడు సర్వేలో పాల్గొనేందుకు అధికారులు ససేమిరా అంటున్నారు. తమకు ఆయుధాలు ఇవ్వాలని అంటూ డిమాండ్ చేస్తున్నారు.ఈ క్రమంలో వారికి రక్షణగా పోలీసులు నిలవాలని ప్రభుత్వం నిర్ణయించిం ది. ఈ క్రమంలో డిజిపి వారికి సూచనలుచేశారు.మరోవైపు డిమాం డ్లను పరిష్కరిస్తేనే సర్వే చేస్తామని చెబుతుం డటంతో రాష్ట్రవ్యాప్తంగా పోడు సర్వే నిలిచిపోయింది. ప్రభుత్వ ద్వంద్వనీతితోనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని ఆదివాసీ, గిరిజన, పోడుదారు ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం అటవీ అధికారుల డిమాండ్లపై నిర్ణయం తీసుకోక పోతే.. పోడు హక్కు పత్రాల జారీలో తీవ్ర జాప్యం ఏర్పడుతుందని అంటున్నాయి. కాగా, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నా, లేకపోయినా..సర్వే,గ్రామసభలు జరుగుతాయని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్థానిక అధికారులు లబ్దిదారుల తో చెప్పినట్టు తెలుస్తోంది.పోడు పత్రాల జారీ కోసం చేపట్టిన సర్వేలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతుండగా, కొన్ని చోట్ల గ్రామసభల్లో ఇబ్బందు లు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో వాస్తవిక పోడు సాగుదారులతో పాటు వేరే ప్రాంతాల్లో ఉంటున్న వారు కూడా దరఖాస్తులు పెట్టుకున్నారు. దీంతో సాగు భూమి గుర్తింపులో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యలన్నీ సర్వేల్లోనే తేలాల్సి ఉన్నా గ్రామసభల వరకూ వెళ్తున్నాయి. క్షేత్రస్థాయి సమస్య గ్రామసభల వరకూ వెళ్తుండటంతో అది అక్కడ పరిష్కారం కావడం లేదు. హరితహారం మొక్కలు నాటిన భూముల్లోనూ సర్వే చేయాలని డిమాండ్లు వస్తున్నందునే ఘర్షణ వాతావరణం నెలకొంటోందని తెలిపారు.హరితహారం మొక్కలు నాటాలని ప్రభుత్వం అటవీ అధికారులకు లక్ష్యం నిర్దేశిరచి, మరోవైపు పోడు పత్రాల జారీకి ఏర్పాట్లు చేయాలని సూచించడంతో..శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి.పోడు సర్వే, గ్రామ సభలను త్వరితగతిన పూర్తి చేసేం దుకు అదనపు బృందాలను తీసుకోవాలని గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సూచించినా ఇంతవరకు ఒక్క అద నపు బృందమూ ఏర్పాటు కాలేదు.సిబ్బంది కొరత,సర్వేలో చోటుచేసుకుంటున్న ఘటనలతో అటవీ అధికారులు నిరాసక్తత కనబరు స్తుండడంతో పోడు హక్కు పత్రాల జారీ ఆలస్య మయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో అధికారి శ్రీనివాసరావు హత్య ప్రభుత్వాన్ని కలచి వేసింది. దీంతో అటవీ అధికారులకు ముందు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఏర్పడింది.అందుకే సిఎం కెసిఆర్ ఆదేశాలతో డిజిపి అప్రమత్తం అయ్యారు.

## కొత్త సభ్యులతో నూతన
# స్వయం సహాయక బృందాలు

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 6,06,000 స్వయం సహాయక బృందాలలో 64 లక్షల మంది సభ్యులున్నారని తెలిపారు. వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 4 ,30 ,785 బృందాలలో 46 కుపైగా సభ్యులుండగా, పట్టణ ప్రాంతాల్లో ఉన్న 1,76,623 బృందాలలో దాదాపు 18 లక్షల మంది సభ్యులున్నారని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.హెచ్.జి గ్రూపులు, సభ్యుల వివరాలను పూర్తి స్థాయిలో అప్-డేట్ చేయాలని, అనంతరం గ్రూపుల్లోని సభ్యులందరికీ క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక గుర్తింపు కార్డు జారీ చేయాలని సి.ఎస్ ఆదేశించారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పొందుతున్న వడ్డీ లేని రుణాల మొత్తాలను ఉత్పాదక రంగాలలో ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సోమేశ్ కుమార్ సూచిం చారు. స్వయం సహాయక బృందాల సభ్యులకు వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం ద్వారా వారి ఆదాయ మార్గాలను పెంపొందించేందు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జీహెచ్ ఎంసీ అడిషనల్ కమిషనర్ శృతి ఓఝా, సెర్ప్ డైరెక్టర్ వై.ఎన్. రెడ్డి, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పాలనను
# అంతమొందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో జీతాలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరగాలని.. ఆ సమయంలో మార్పు సాధించాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. మర్రి శశిధర్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణలో బీజేపీ పోరాటాలను నమ్మి పార్టీలో చేరుతున్న మర్రి శశిధర్ రెడ్డికి ఆయన హృదయ పూర్వక స్వాగతం పలికారు.ప్రజాస్వామిక తెలంగాణ సాధన కోసం పార్టీలోని నాయకులమం తా కలిసికట్టుగా పనిచేస్తా మని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని టీఆర్ఎస్ సర్కారు భ్రష్టు పట్టిస్తోందన్నారు. తెలం గాణ అభివృద్ధి గురించి కేసీఆర్ ఆలోచించడం లేదు. కనీసం జీతాలు కూడా ఇయ్యలేని స్థితిలో రాష్ట్రం ఉంది. సంక్షేమ పథకాలను సైతం అమలు చేయలేక ోపోతున్నరు. కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు లోపాయి కారీ ఒప్పందాలు కుదుర్చుకొని.. పైకి కొట్లాడుతున్నట్లు నాటకాలు ఆడుతున్నా యని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్, టీఆర్ఎస్ లతో బీజేపీ అలుపెరగకుండా పోరాటం చేస్తోందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్రమోడీని తిట్టడంపైనే కేసీఆర్ దృష్టి పెట్టారు. తెలంగాణ అభివృద్ధి గురించి కేసీఆర్ ఆలోచించడం లేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి బీజేపీలో చేరారు. కేంద్రమంత్రులు శర్బానంద సోనోవాల్, కిషన్‌రెడ్డిల సమక్షంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పనైపోయిందని ఎద్దేవాచేశారు. టీఆర్ఎస్‌ను ఎదుర్కోవడం కాంగ్రెస్ వల్ల కాదని తేల్చిచెప్పారు. తెలంగాణలో టీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పడం బీజేపీతోనే సాధ్యమవుతుందని మాజీమంత్రి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. మోడీ నాయకత్వంలో దేశం ముందుకు వెళుతోందని... తాను ఎంతో ఆలోచించాకే బీజేపీలో చేరానన్నారు. ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమానికి బండి సంజయ్, లక్ష్మణ్, డీకే ఆరుణ, వివేక్ వెంకటస్వామి ఇతర నేతలు హాజరయ్యారు.



## అరవింద్ కేజ్రీవాల్ హత్యకు బిజెపి కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఢిల్లీ మునిసిపల్ ఎన్నికల్లో ఆప్ చేతుల్లో ఓటమి పాలౌతామని బిజెపి భయపడుతోందని సిసోడియా పేర్కొన్నారు. దీంతో కేజ్రీవాల్‌ను హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందని, బిజెపి ఎంపి మనోజ్ తివారీ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.కాగా,భారీ అవినీతి,మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్లను అమ్ముకోవడం, రేపిస్టులతో స్నేహం, జైల్లో ఆప్ మంత్రికి సకల సౌకర్యాలతో మసాజులు వంటి పరిణామాల పట్ల ఆప్ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారని గురువారం మనోజ్ తివారీ ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆప్ ఎమ్మెల్యేలపై ప్రజలు దాడులు చేస్తున్న ఘటనలను చూస్తున్నామని,ఇలాంటి అనుభవం కేజ్రీవాల్‌కు ఎదురు కాకూడదని కోరుకుం టున్నట్లు ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ట్వీట్‌పై సిసోడియా స్పందిస్తూ.. కేజ్రీవాల్ హత్యకు కుట్ర పన్నుతున్నట్లు ఆయన ట్వీట్ బయట పెట్టిందని అన్నారు.కేజ్రీవాల్ పై దాడి చేయాలని ఇప్పటికే తన గూండాలను మనోజ్ తివారీ పురమాయించినట్లు బహిరంగంగా చెప్పారని,ఇప్పటికే పక్కా ప్లాన్ ను సిద్ధం చేశారని అన్నారు.ఇలాంటి కుట్ర పూరిత రాజకీయాలకు ఆప్ భయపడదని హెచ్చరిం చారు. బిజెపి కుట్రలను ప్రజలు తిప్పికొడతారని, ఎన్నికల్లో వారిని ఓడిస్తారని అన్నారు.

# విశ్వనగరంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సార్‌డీపీ కార్యక్రమాన్ని రూపొందించి జీహెచ్ఎంసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖకు అప్పగించారు.మాకు అప్ప జెప్పిన 48 కార్యక్రమాల్లో భాగంగా శిల్పా ఫ్లై ఓవర్‌తో కలిసి 33 కార్యక్రమాలను ఆరేళ్లలో పూర్తి చేశామని సగర్వంగా చెబుతున్నానన్నారు. పరిశ్రమల మంత్రిగా చాలా నగరాలు,చాలా దేశాలు,చాలా రాష్ట్రాలు తిరుగుతు ఉంటాను..ఇతర నగరాలు,ఇతర దేశాల నుంచి వచ్చిన వారంతా చెప్పే మాటక ఒకటే..హైదరాబాద్‌లో ఉన్నంత అత్యుత్తమంగా మౌలిక వసతులు ఈ దేశంలో ఏ నగరంలో లేదని చెబుతున్నారు. ఢిల్లీ, బాంబే, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, అహ్మదాబాద్ కానీ, పుణెళికు వెళ్లినా..ఇలాంటి అత్యుత్తమ మౌలిక వసతులు భారతదేశంలో ఏ నగరంలో లేవు అని..మనది మనం కితాబిచ్చుకోవడం కాదు.. అంతర్జాతీయ సంస్థలు,జాతీయ సంస్థలు,జాతీయ ప్రము ఖులు చెబుతున్న మాట.పరిశ్రమలు, ఐటీ రంగం విస్తృతంగా పెరగడంతో ప్రతిఏటా లక్షల మంది హైదరా బాద్‌కు కొత్తగా వచ్చి స్థిరపడుతున్నారు. నగరం నలు వైపులా విస్తరిస్తున్నది. పశ్చిమ హైదరాబాదే కాదు.. తూర్పు,ఉత్తరం,దక్షిణం నలువైపులా ఓఆర్ఆర్‌లో ఉన్నది అంతా జీహెచ్ఎంసీలో కలిసిపోయినట్టుగా విపరీతంగా విస్తరిస్తున్న విషయం అందరికీ తెలుసు.అందుకే ఎస్సార్



డీపీయే కాదు. ఇందులో 8వేలకోట్లతో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఎస్సార్‌డీపీ ఫేజ్-2 తీసుకు రాబోతున్నం.

ఇందులో రూ.3500కోట్లతో మరిన్ని కార్యాక్రమాలు అమలు చేస్తాం. దీంతో పాటు సీఆర్ఎంపీ కార్యక్రమాన్ని తీసుకొని నగరంలో 710 పైచీలుకు మేయిన్ రోడ్స్‌ను ఎంత వర్షం దెబ్బతినకుండా చర్యలు తీసు కుంటాం. మేయిన్ రోడ్స్‌పై రద్దీని తగ్గించేందుకు లింక్ రోడ్స్ అభివృద్ధి చేశాం.వాటికి చాలా అభినందనలు వస్తు న్నాయి. ఇలా వ్యూహాత్మ కమైన ఆలోచనతో సిటీ మాస్టర్ ప్లాన్, రేపటి అవసరాలు ఎలా ఉంటాయ్ అనే ఆలోచన తోనే ఇవన్నీ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి సబిత, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్పేస్ టెక్ క్యాపిటల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించిందని భవిష్యత్తులోనూ తెలంగాణ కేంద్రంగానే తమ కంపెనీ మరింత ముందుకు పోయే ప్రణాళికలు ఉన్నాయని స్కై రూట్ తెలిపింది. తెలంగాణలో సమీకృత రాకెట్ డిజైన్, తయారీ, పరీక్షా కేంద్రం ఏర్పాటు చేస్తామని ఇందకు సహకరించాలని మంత్రి కేటీఆర్‌ను స్కై రూట్ ఏరోస్పేస్ కంపెనీ కోరింది. ముందునుంచి స్కై రూట్‌లాంటి కంపెనీలకు మద్దతివ్వడం తమకు గర్వకారణం అన్న కేటీఆర్, ఆ కంపెనీ భవిష్యత్ ప్రణాళికలక తెలంగాణ ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. స్కైరూట్ ప్రతిపాదిస్తున్న సమీకృత రాకెట్ డిజైన్, తయారీ, పరీక్షా కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామి ఇచ్చారు. స్కై రూట్ సక్సెస్‌తో హైదరాబాద్, టీ హబ్ పేరు మరోసారి మారుమోగిందన్న కేటీఆర్, ఇందుకు ఆ కంపెనీకి అభినందనలు తెలిపారు. దేశ అంతరిక్ష రంగంలో చరిత్ర సృష్టించిన స్కై రూట్‌కు హైదరాబాద్ వేదికవడం గర్వంగా ఉందన్నారు కేటీఆర్. దేశ అంతరిక్ష రంగానికి ఇది చారిత్రాత్మక సందర్భం అన్నారు. రాకెట్ లాంటి సంక్లిష్టమైన ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించడం సులభం కాదని, తొలి ప్రయత్నంలో అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపగలిగే సత్తా సంపాదించడం మాములు విషయం కాదన్నారు. స్కై రూట్ కంపెనీ టీం వర్క్‌తోనే ఇది సాధ్య మైందన్నారు. రాకెట్ తయారీ అంటేనే ఇన్వెస్టర్లు అంతగా ఆసక్తి చూపించరని, అయితే రాబోయే రోజుల్లో ఈ ఆలోచన మారుతుందన్నారు. స్పేస్ టెక్ క్యాపిటల్‌గా హైదరాబాద్ మారుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మరో స్టార్టప్ ధృవ కూడా త్వరలోనే ఉపగ్రహ ప్రయోగం చేపట్టబోతుందని, త్వరలో మరో సక్సెస్ స్టోరీని దేశం చూడబోతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన స్పేస్ టెక్ పాలసీతో ఇక్కడే రాకెట్లు తయారుచేయవచ్చని, ఇక్కడి నుంచే ప్రయోగించవచ్చని కేటీఆర్ తెలిపారు. ఒక అద్భుతమైన ఆలోచనకు ఊతం ఇచ్చేలా టీ హబ్, టీ వర్క్స్ ఏర్పాటుచేయడం గొప్ప విషయం అన్న స్కై రూట్ ఏరో స్పేస్ కంపెనీ యాజమాన్యం, తమ ప్రస్థానంలో ఈ రెండింటి పాత్ర మరువలేనిదని తెలిపింది. ఇందుకు తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రి కేటీఆర్‌కు స్కై రూట్ కంపెనీ ధన్యవాదాలు చెప్పింది. 200 మంది స్కై రూట్ సిబ్బంది కష్టం ఫలించినందుకు సంతోషంగా ఉందని ఆ కంపెనీ ప్రతినిధి పవన్ చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా భవిష్యత్తులోనూ తమ కంపెనీ విస్తరిస్తుందన్న పవన్, అంతరిక్ష రంగానికి సంబంధించిన విభిన్నమైన రంగాలకు అవసరమైన నైపుణ్యం కలిగిన వ్యక్తులు, సపోర్ట్ ఈకో సిస్టం హైదరాబాద్‌లో ఉండడంతోనే ఈ విజయం సాధ్యమైందని గుర్తుచేశారు.






## గ్రూప్-4 పోస్టుల భర్తీకి
# ఆర్థికశాఖ అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఆశావహులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రూప్-4 ఉద్యోగాల్లో ముఖ్యంగా మూడు కేటగిరీలకు సంబంధించిన పోస్టులున్నాయి. ఇందులో ఎక్కువగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 6,859, వార్డు ఆఫీసర్ పోస్టులు 1,862, పంచాయితీరాజ్‌శాఖలో భారీ స్థాయిలో 1,245 పోస్టులు, 429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి. రెవెన్యూ శాఖలో 2,077 జూనియన్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ పరిపాలన అనుమతి ఇచ్చింది. ఇంతకు ముందు ప్రభుత్వం గ్రూప్-2లో 663 పోస్టులు గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా మరికొన్ని కేటగిరీ పోస్టులను చేరుస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోస్టులు భారీగా పెరిగాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి హరీష్ రావు ప్రకటించారు. ఈమేరకు అనుమతి ఇస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## బస్తీ దవాఖానాలతో
# పేదల చెంతకే వైద్యం

### కొత్తపేట్‌లో బస్తీ దవఖానాను ప్రారంభించిన సబిత

**రంగారెడ్డి,నవంబర్25:** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నదని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పేదలకోసం సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.దీంట్లో భాగంగా పేదల వద్దకే వెళ్లి ప్రభుత్వ వైద్యాన్ని అందించడం చారిత్రక నిర్ణయమని మంత్రి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి మున్సిపాలిటీ పహాడి షరీఫ్ దర్గా సమీపంలో, కొత్తపేట్ గ్రామంలో బస్తీ దవఖానాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో బస్తీలలో నివాస ముండే నిరుపేదల చెంతకే వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన బస్తీ దవఖానాలు ఎంతగానో ఉప యోగ పడుతున్నాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర రావు, రంగారెడ్డి జిల్లా బస్తీ దరఖాన ఇన్‌చార్జి వినోద్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శారద శ్రీనివాస్, జల్‌పల్లి మున్సిపాలిటీ టీఆర్ఎస్ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ ఖలీఫా, వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్ ,కౌన్సిలర్లు శంషుద్దీన్, మజర్, కోఆప్షన్ సభ్యుడు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.




## ఫామ్‌హౌజ్ కేసులో
# హైకోర్టులో బెయిల్ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

తీర్పును సవాల్ చేస్తూ రామచంద్ర భారతి,నందకుమార్, సింహయాజీలు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ధర్మాసనం శనివారం విచారణ జరప నుంది. నిందితుల పిటిషన్ ను పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశించింది. తామైతే ఎప్పుడో బెయిల్ ఇచ్చేవారమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. రామచంద్ర భారతి, నంద కుమార్, సింహయాజీలు గతంలోనూ బెయిల్ కోసం ఏసీబీ కోర్టును ఆశ్రయిం చారు. అయితే దర్యాప్తు సమయంలో నిందితులకు బెయిల్ ఇస్తే కేసు, సాక్ష్యులను ప్రభావితంచేసే అవకాశముందని పోలీసులు వాదించారు. దీంతో ఏసీబీ కోర్టు వారి బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. మరోవైపు ఫాం హౌస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు నిందితుల జ్యూడీషియల్ రిమాండ్‌ను ఏసీబీ కోర్టు పొడగించింది. రామచంద్ర భారతి, నంద కుమార్, సింహయాజీల రిమాండ్ గడువు ముగియడంతో పోలీసులు వారిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. కోర్టు వారి జ్యూడీషియల్ రిమాండ్‌ను డిసెంబర్ 9వ తేదీ వరకు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ ముగ్గురిని చంచల్ గూడా జైలుకు తరలించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేశారన్న కేసులో ముగ్గురు నిందితుల కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ స్పెషల్ కోర్టు గురువారం కొట్టివేసింది. ముగ్గురు నిందితులను ఇప్పటికే రెండురోజుల కస్టడీకి అనుమతించామని, మరోసారి కుదరదని సిట్ అధికారులకు తేల్చి చెప్పింది. గతంలో నవంబర్ 10, 11, తేదీల్లో ముగ్గురి నిందితులను కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు పలు అంశాలపై ప్రశ్నించారు.కొంత సమాచారాన్ని రాబట్టారు.అయితే, దర్యాప్తులో భాగంగా కొన్ని ముఖ్య విషయాలు వెల్లడయ్యాయని వాటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు మరో ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోర్టును కోరారు.

## వ్యవసాయోత్పత్తుల్లో
# దూసుకుపోతున్న తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

కట్టడం లేదని,తెలంగాణలోనే నిర్మిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయని చెప్పారు. 1.50కోట్ల ఎకరాల వ్యవసాయోగ్యమైన భూమి రాష్ట్రంలో ఉందని, 1.46లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు పండిస్తున్న ఘతన రాష్ట్రానిదేని అన్నారు. 65 లక్షల మంది రైతు కుటుంబాలకు రైతుబంధు అందుతుందని, 1.48కోట్ల ఎకరాలకు రైతుబంధు అందజేశామన్నారు. దేశంలో సాగుకు సంపూర్ణ సహకారం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణెళిన్నారు. ప్రపంచ జనాభా 800 కోట్లు దాటిందని, అమెరికాలో 90కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉంటే భారత దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి వ్యవసాయ అనుకూలంగా ఉందన్నారు. చైనా,అమెరికాలో ప్రపంచ దేశాలు దేశాలకు అన్నం పెట్టలేవని.. ప్రపంచానికి అన్నంపెట్టే స్థితిలో భారతదేశం ఉందన్నారు. దేశ యువతకు రాబోయే రోజుల్లో ఆహారరంగంలో ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయన్నారు.

ఖమ్మం జిల్లాలోనే కష్టపడే రైతులు ఉన్నారన్నారు. తెలంగాణ ఉత్పత్తులే రాబోయే రోజుల్లో కీలకం కాబోతున్నాయన్నారు. ప్రజలకు అన్నం పెట్టే అన్నదాతను నిలబెట్టింది సీఎం కేసీఆర్ అన్న విషయం ఎవరూ మరిచిపోవద్దన్నారు.డిసెంబర్ నెలలో యాసంగి పంటకు రైతుబంధు సాయం అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పండించిన పంటను రైతులు దాచుకునే వెలుసులుబాటు లేదని,దానికి శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గోడౌన్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. జిల్లా రైతులు వైవిధ్యమైన వ్యవసాయం చేయడంలో ముందున్నారన్నారు.

సీఎం ప్రవేశపెట్టిన పథకాలతో స్వేచ్ఛగా పండిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి, లాభాలు గడించాలని సూచించారు.సాగునీరు అందించడంతో రైతులు, గ్రామస్తులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై గ్రామంలో సమావేశాలకు, సభలకు వచ్చే పరిస్థితి లేదన్నారు.మానవ జీవన మనుగడకు నీరే మూలాధారమని..నీటిని ఒడిసిపట్టే పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

# పానీపూరి ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ టైఫాయిడ్‌కు మరోపేరుగా 'పానీపూరి డిసీజ్' అని చెప్పుకోవచ్చన్నారు. పానీపూరి వ్యాపారస్తులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పానీపూరీలో పోసే నీటిని వేడిచేసి, వడపోసి శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. దోమలు,ఈగలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.ఏదీ ఏమైనా ప్రజలు ఈ కాలంలో పానీపూరి తినడం మానుకోవాలని సూచించారు. కామెర్లు, ప్రేగులలో మంటకు కారణమయ్యే పానీపూరీని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిదని స్పష్టం చేశారు. అంతలా తీనాలనిపిస్తే.. జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



జగిత్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గొల్లపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా నియామకమైన కాంపెల్లి హన్మాండ్లు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల లింగారెడ్డి. వారికి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్ పర్సన్. అనంతరం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి రావాలని జెడ్పీ చైర్ పర్సన్ ను ఆహ్వానించారు. వారి వెంట దట్నూర్ సర్పంచ్ నగేష్ తదితరులు ఉన్నారు.



జగిత్యాల టి.ఆర్. నగర్ లో బస్తీ దవాఖాన ను, అంగన్ వాడి కేంద్రంలో పిల్లల పౌష్టిక ఆహారం పరిశీలించి వారికి స్నాక్స్ తినిపించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

## ఎమ్మెల్సీ పాడి కౌసిక్ రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే జి.ఎం.కు వినతి


**జమ్మికుంట నవంబర్ 25 (ప్రజామంటలు):** శుక్రవారం జమ్మికుంట రైల్వే స్టేషన్ సందర్శనకు విచ్చేసినటువంటి సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అజయ్ జైన్ కు స్థానిక శాసన మండలి సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, పురపాలక సంఘం చైర్మన్ తక్కళ్ళపల్లి



రాజేశ్వర్ రావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు సమస్యలను జి ఎం ద్రుష్టి కి తీసుకు వెళ్ళి, వాటిలో జమ్మికుంట నుండి కొత్తపల్లికి వెళ్లుటకు ఫూట్ ఓవర్ బ్రిడ్జి లేక ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు, ప్రమాదాలకు గురి అవుతున్నందున ఫూట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరగా నిధులు మంజూరు చేయాలని, అలాగే రైల్వే స్టేషన్ నుంచి జమ్మికుంట వెళ్లే సమయంలో రైల్వే స్టేషన్ టికెట్టు లేదని జరిమానాలు విధిస్తున్నారని తెలిపారు. ఇలా కాకుండా అనవసర జరిమానాలు వేయకుండా చొరవ చూపాలన్నారు. స్టేషన్‌లో రాయపూర్ ఎక్స్‌ప్రెస్, దక్షిణ ఎక్స్‌ప్రెస్, ధనపూర్ ఎక్స్‌ప్రెస్, నవజీవన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జమ్మికుంటలో స్టాప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దేశిని స్వప్న-కోటి, 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధ-సదానందం, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా గాయత్రి యజ్ఞం

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో గాయత్రి యజ్ఞం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక యోగ గురూజీ



వంగల భాస్కరాచారి ఆధ్వర్యంలో స్థానిక ఎల్.జీ. గార్డెన్లో అంగరంగ వైభవంగా శ్రీ గాయత్రీ జప యజ్ఞం నిర్వహించి, యజ్ఞం విశిష్టతను తెలిపారు. విశ్వకర్మ సత్సంగం జరిగింది. ఈసత్సంగంలో యోగ, ధ్యానంతో బాటు శ్వాస క్రియలు, సత్సంగం, భజనలు చేశారు. ఈకార్యక్రమంలో యోగ గురూజీ వంగల భాస్కరాచారితో బాటు సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, కొక్కుల రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఓ హత్యకు నిరసనగా టింబర్ డిపోలు బంద్

**జిల్లా సామిల్, టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి గౌడ్**

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** అటవీ సంపదను కాపాడే ఫారెస్ట్ అధికారుల రక్షణకు గాను వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆయుధాలు సమాకూర్చాలని జగిత్యాల సామిల్, టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ కోరారు. శుక్రవారం తిరుపతి గౌడ్ జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రగొండ ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు హత్యకు నిరసనగా శనివారం జగిత్యాల జిల్లా సామిల్, టింబర్ డిపోలు బంధు పాటిస్తు ఫారెస్ట్ అధికారులకు మద్దతు ప్రకటిస్తూన్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర టింబర్ ఫెడరేషన్ అధ్యక్షులు రమణయ్య సూచనల మేరకు జిల్లా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నమన్నారు. ఫారెస్ట్ రేంజర్ పై గుత్తి కోయలు దాడి చేసి హతమార్చడం దారుణమన్నారు. నేడు అసోసియేషన్ తలపెట్టిన బందులో పాల్గొని జిల్లాలోని సామిళ్ళు, టింబర్ డిపో యజమానులను తిరుపతి గౌడ్ కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు షాకీర్, టౌన్ అధ్యక్షులు రమణారావు, బాలు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

# మా "అయ్య" కనబడుటలేదు

**డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** ప్రతీ ఏటా నవంబర్ నెలలో 19 నుండి 25 వరకు ప్రపంచ వారసత్వ వారోత్సవాలు జరుపుకుంటాము. ఈ సందర్భంలో "మా అయ్య కనబడుతలేడ"ని జనగామ కలెక్టర్ కి పురావస్తు శాఖకు, పోలీస్ స్టేషన్ లోనూ, ఇటీవల చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి పిర్యాదు చేసిన విషయం ఆసక్తిని కలిగించింది. ఆ అయ్య తెలంగాణా అంతటికీ ఒకే ఒక్క అయ్య కావడం విశేషం. జనగామ జిల్లా కేంద్రం సమీప గ్రామమైన ఎల్లంల గ్రామ శివారులో అయ్యల గుడి, గుడిలో అయ్య విగ్రహం, పాదాల బండ ఉంది. సుమారుగా 8 వ శతాబ్దానికి చెందినది. ఎన్నో ఏళ్లుగా పడావు బడి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు అనేక సార్లు గుప్త నిధుల త్రవ్వకాలు జరిపి ఆలయ స్థంభాలు కూల్చి వేసారు. అది అయ్యప్ప విగ్రహం అని తెలియక ఆ గుడి వెళ్ళినవారు లేరు. అయ్యప్ప దేవాలయాలు కేరళ,తమిళనాడు లో తప్ప మరెక్కడా కనిపించదు. ప్రస్తుతం ఉన్న అయ్యప్ప స్వామి కంటె పూర్వ రూపం కావడంతో తెలుగు రాష్ట్రాల పురావస్తు, చరిత్ర పరిశోధకులు సైతం శిల్పాన్ని గుర్తించలేక పోయారు.పరిశోధకుడు ఈ కారణంగా రెడ్డి రత్నాకర్ రెడ్డి "జైన యక్షుడు "గా బావించి గతంలో వార్తా పత్రికలో వార్త రాశారు. ఆ తరువాత గూగుల్ సహాయంతో ప్రాథమికంగా గుర్తించి, కేరళ తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పురావస్తు శాఖ అధికారులు, పాండిచ్చేరికి చెందిన చరిత్రకారులను సంప్రదించి అయ్యప్ప గా గుర్తించారు. గుర్తించిన తరువాత ఎల్లంల గ్రామాన్ని సందర్శిస్తే ఆలయ శిథిలాలు , అయ్య విగ్రహం అన్నీ కనబడకుండా పోయాయి. ఆ ప్రదేశంలోని చెట్లు,దట్టమైన పొదలు అన్నిటినీ తొలగించారు. స్థానిక గ్రామస్థురాలైన 80 ఏళ్ల పాల నర్సమ్మ , తన చిన్ననాట గుడి ముందు ఉన్న మట్టి బొమ్మలతో ఆడుకున్నానని తెలియజేసింది. అయ్య గుడి ముందు గుర్రాలు మొదలయిన పశువుల బొమ్మలు ఉండడం సర్వ సాధారణం. కేరళలో చాలా కాలంగా అయ్యప్పన్ భక్తి ప్రబలంగా ఉన్నప్పటికీ , మిగిలిన దక్షిణ భారతదేశంలో మాత్రం 20 వ శతాబ్దపు చివరిలో మాత్రమే ప్రాచుర్యం పొందిందనేది ఇప్పటి వరకు ఉన్న భావన. అది నిజం కాదని ఈ పరిశోధన తెలియజేస్తున్నది.

**శాస్త రూప అయ్యప్ప విగ్రహం ఈ విధంగా ఉంది:**

యౌవనుడు, అంగ లావణ్యం, తలపై ఎత్తైన వెడల్పాటి సిగ ముడి, చెవులకు వృత్తాకార కుండలాలు, విశాలమైన భుజాలు, ఎడమ కాలును మడిచి ఎడమ చేతిని కాలిపై ఆంచి, కుడి కాలును పీఠంపై ముడిచి ఉత్కుతికాసనంలో కనిపిస్తాడు. కుడి చేతిని తొడ దాకా దించి కేటయం (కొడవలి వలె ఉండే కత్తి) ను ధరించాడు. ఆభరణం వలె ఉన్న మొలధారానికి పిడి ఉంది. మెడకు చేతులకు, కాళ్ళకు ఆభరణాలు ఉన్నాయి. కుడి వైపు వినమ్రంగా ఉన్న జీను ధరించిన గుర్రం, దిగువన మెడకు బెల్ట్ ధరించిన కుక్క ఉన్నాయి. ఎడమ వైపున కూర్చొని ఉన్న అయ్యప్ప అనగానే మనందరికీ తమిళనాడు కేరళ తెలుగు రాష్ట్రాలతో



పాటు దక్షిణ భారత దేశాన్ని ఆధ్యాత్మికంగా ఏకం చేస్తున్న శబరిమలై అయ్యప్ప గుర్తుకు వస్తాడు. తెలుగు రాష్ట్రాల నుండి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో శబరిమలై సందర్శిస్తారు. అందుకోసం సుదూర యాత్ర చేస్తారు.దక్షిణ భారత దేశాన్ని ఆధ్యాత్మికంగా ఒకటిగా చేసింది అయ్యప్పనే. సుదూర కేరళ పందల దేశానికి, తెలంగాణాకు సత్ సంబంధాలు ఉన్నాయని డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలలో తొలిసారిగా అయ్యప్ప విగ్రహం జనగాం జిల్ల పరిధిలోనే బయట పడటం గమనార్హం. ఇక తమిళ పదం అయ్యనార్ అనే మూలపదం నుండి అయ్య ఉద్భవించింది. ఎల్లంల గుట్ట పరిసరాలన్నీ ఒకప్పుడు దట్టమైన అడవితో ఉండేది. ఆ అడవిలో అయ్యప్ప దేవాలయం నిర్మించారు. ఎల్ల (ఎటు చూసినా) మరియి మలై ( కొండ) పేరే "ఎల్లంల "అనీ గ్రామ నామం స్థిర పడి ఉండవచ్చును. అయ్య విగ్రహం దొరికితే కేరళ లోని శబరిమలై వలే తెలంగాణాలో కూడా ఎల్లమలై (ఎల్లంల గుట్ట) గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# కెసిఆర్ చర్లపల్లి జైలు వెళ్ళాక తప్పదు

**పొన్నాల కామెంట్స్**

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** కెసిఆర్ కు చర్లపల్లి జైలు తప్పదని, కుటుంబ పాలనకు చరమగీతం పాడండి. రైతు సమస్యలు పట్టని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు అని మాజీ టి పిసిసి అధ్యక్షుడుపొన్నాల లక్ష్మయ్య అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శేష జీవితం చర్లపల్లి జైలులో అని.. కేంద్రంలో బిజెపి.. రాష్ట్రంలో తెరాస సర్కార్ కు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ టి పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖీలాషాపురం గ్రామాల్లో స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మయ్య మాట్లాడుతూ రుణమాఫీ పేరుతో కాలం వెలదీస్తున్న కేసీఆర్ రైతులను మోసం చేస్తున్నారని కుటుంబ పాలనతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని వాటిపై విచారణ జరిగితే కేసీఆర్ కుటుంబానికి జైలు పాలుకాకా తప్పదని ఆయన అన్నారు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్ దక్కింది అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలన అయిందని ఆయన అన్నారు. కుటుంబ సభ్యులకు పెద్దపీట వేస్తూ వారికి అనుకూలంగా ఉన్న కంపెనీలకే కాంట్రాక్టు ఇస్తూ పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు కేసీఆర్ బంధువులకే పోలీసు వాహనాల కాంట్రాక్టు ఇచ్చిన చరిత్ర కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో రాష్ట్రంలో సుశ్రిత పాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ సర్కార్ రైతు సమస్యలను గాలికి వదిలి ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ అండగా నిలిచి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల పక్షాన ఉండేది అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలంఆయన అన్నారు. రుణమాఫీ పేరుతో మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. తక్షణమే ధరణి రద్దు చేయాలని ఆయన



డిమాండ్ చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా నాయకులు ఉడత రవియాదవ్ సోషల్ మీడియా ఇన్చార్జి పిట్టల సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా నాయకులు కొలిపాకసతీష్. కవాటి భాస్కర్ రాజకుమార్ సర్పంచ్ శ్రీధర్ ఎంపీటీసీ అల్బిలి కృష్ణ, అంజిరెడ్డి, రఘునాథ్ పల్లి ఎస్సి సెల్ అధ్యక్షుడు కడారి నగేష్, నామాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ లో కొనోకార్పస్ చెట్లతో ప్రజల ఆరోగ్యానికి పొంచి ఉన్న ముప్పు

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** జనగామలో అడుగడుగునా కోనోకార్పస్ మొక్కలు (విషపు మొక్కలు) చెట్లతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉన్నదని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. శుక్రవారం జనగామ సిపిఎం ఆఫీసులో పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకట మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. హరిత హారం పేరుతో ఇష్టా రాజ్యంగా నాటించారన్నారు. ఈ మొక్కలతో ప్రజల ఆరోగ్యానికి,పర్యావరణానికి పెను ముప్పు ఉండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నదని అన్నారు. ఈమేరకు అందంగా ఉంటాయని విషపూరితమైన కనోకార్పస్ మొక్కలు విచ్చలవిడిగా నాటడం వల్ల శ్వాస సంబంధ రోగాలు, ఎలర్జీ, ఇతర చర్మ వ్యాధులు పెద్ద ఎత్తున ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రజల నుండి విమర్శలు రావడంతో వరంగల్, జహీరాబాద్, ఇతర మున్సిపాలిటీలలో వాటిని తొలగించే పనిలో పడ్డారన్నారు. జనగామ లో ఎందుకు తొలగించట్లేదో అర్థం కావట్లేదని అన్నారు. హరితహారం పేరుతో ఇష్టమున్నట్లు జరిమానాలు వేసిన అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. విషపూరిత కనోకార్పాస్ చెట్లను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత, అధికారులపై మరియు ప్రజా ప్రతినిధి మున్సిపల్ చైర్మన్ పై ఉందని అన్నారు. కమిషనర్ ఇప్పటికైనా రోడ్డు డివైడర్ పనులు పూర్తి చేసి ప్రజల ఆరోగ్యం కాపాడాలని, జనగామ హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర దుమ్ముతో అనునిత్యం దుకాణ దారులు ప్రజలు ఎంత ఇబ్బంది



పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి పల్లెల లలిత, దూసరి నాగరాజు, చీర రజిత, కొండ వరలక్ష్మి, భాషపాక విష్ణు, మారేడు వినోద్, కళ్యాణం కళ్యాణ్, వెంకటేష్, ఎండి మైవెల్లి, రాగల్ల అంజయ్య, గుండె మల్లేష్, చింత బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ లోపం ఉన్నపిల్లల పట్ల ప్రత్యేక సిద్ధ వహించాలి

**సిడిపిఓ స్వరూప**

**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** అంగన్వాడీ టీచర్లు గర్భిణీ, బాలింతలకు అన్ని సేవలు సక్రమంగా అందించాలని, పోషణ లోపం ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిడిపిఓ స్వరూప




తెలిపారు. శనివారం ముల్కనూర్ రైతు వేదికలో ప్రాజెక్టు లెవెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. భీమదేవరపల్లి, హసన్ పర్తి, కమలాపూర్ ఎల్కతుర్తి మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనిసెఫ్ డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్ భాస్కర్ ఆన్లైన్ ఆప్ ఎన్వెచ్ టిఎస్ లో డేటా ఎంట్రీ ఎలా చేయాలి అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ శిరీష, పద్మ, సుశీల, అనిత, స్వరూప, కల్పన, ప్రసూన, పోషణ అభియాన్ టీం తేజశ్రీ, సువర్ణ వివిధ మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆరోహి-2022 అలరించిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** స్థానిక రామకృష్ణ డిగ్రి అండ్ పి.జి. కళాశాల బి.కాం. విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు రెడ్డి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శాతవాహన విశ్వ




విద్యాలయ పరీక్షల నిర్వహణాధికారి డా. రంగప్రసాద్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఈపోటీ ప్రపంచంలో మనం నిలదొక్కుకోవాలంటే లక్ష్యం పై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే సృజన శక్తిని పెంపొందించుకుంటేనే భవిష్యత్తులో ఎంతగానో రాణిస్తామంటూ స్ఫూర్తిదాయకంగా సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలందించారు. ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, పి.జి. ప్రిన్సిపాల్ వెంకట రమేశ్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ బి. మల్లేశం, ఉపాధ్యాయులు యం.డి. అఫ్సర్, వి. చంద్రశేఖర్, కె. శంకర్, జె. రాకేశ్, అక్బర్, వెంకటసాయి, రజిత ప్రభృతులతో పాటు తదితర ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది మరియు కామర్స్ విద్యార్థులంతా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు

**ఎస్సై ప్రవీణ్ కుమార్**

**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ జెడ్పి హైస్కూల్లో భీమదేవరపల్లి జోన్ సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీలను ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్, హెచ్ఎం సునీత



రాణి శనివారం ప్రారంభించారు. ఈ పోటీలలో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ%ొా%. క్రీడల ద్వారా శారీరక దృఢత్వమే కాక మానసిక ఉల్లాసంతో పాటు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి జోన్ సెక్రటరీ పి. సునీల్ కుమార్ గౌరవ అధ్యక్షులు రవీందర్, శ్రీనివాస్, కృష్ణ గ్రామ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, వెంకటస్వామి, పిఈటి కర్ణాకర్, ఉపాధ్యాయులు స్వప్న, కృష్ణమూర్తి, ఉమా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బిజెపి అభివృద్ధి నినాదం..ఓ ఎండమావి!

ఏ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి రావాలన్నదే ఇప్పుడు బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా మారింది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలను అస్థిరపరచడం..అవసరమైతే బుల్‌డోజ్ చేయడం.. అధికారంలోకి రావడానికి ఎత్తులు వేయడం అన్న రీతిలో కేంద్రంలోని బిజెపి పాలన సాగుతోంది. గుజరాత్ లో ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వాన్ని తిరిగి నిలబెట్టుకునే యత్నాలు కూడా జోరుగా సాగుతున్నాయి. అక్కడ ప్రజలను మరోమారు ఏమార్చే ప్రయత్నాలు ఊపందు కున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ముందు ఇవే లక్ష్యాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించే సాహసం చేయడం లేదు. అలాగే నిరుద్యోగం, ఆకలి, ధరలు తదితర అంశాలు కూడా వెనక్కి పోయాయి. ప్రపంచంలో ఏ దేశంలో లేని అపారమైన యువశక్తి భారత దేశంలో ఉంది. నేటి దేశ జనాభాలో 90 కోట్ల మంది పని చేసే వయస్సుగల వారే. వీరందరికీ ఉపాధి కల్పిస్తేనే దేశం అభివృద్ధి బాటలో పయని స్తుంది. వస్తు ఉత్పత్తి పెరిగి విదేశీ మారకం లభిస్తుంది. పాలకులకు సరైన విధానాలు లేకపోవటం వలన యువశక్తి నిర్వీర్యమై దేశ అభివృద్ధి తిరోగమన దిశలో సాగుతున్నది. ఉద్యోగ, ఉపాధి కల్పన లేక యువత నిరాశ, నిస్పృహకులోనై పెడ మార్గంలో పయనించటం, ఆత్మహత్యలకు పాల్పడటం జరుగుతున్నది. మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ 2014 సాధారణ ఎన్నికల సందర్భంలో తాము అధికారంలోకి వస్తే ప్రతియేటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానని వాగ్దానం చేసి మోసపుచ్చింది. నిరుద్యోగంతో అల్లాడుతున్న యువత దానికి ఆకర్షితులై ఎన్‌డిఎకు ఓట్లు వేసి మోసపోయారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ కల్పన అన్న మాట మర్చిపోయి, ఉద్యోగ, ఉపాధిని హరించే విధానాలు చేపట్టింది. ఫలితంగా నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జిఎస్టీ వసూళ్లు పెరిగిన తీరును చూసి దేశం బ్రహ్మాండం గా అభివృద్ధి సాధించిందని చంకలు గుద్దుకుంటు న్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను సంక్షోభంలోకి నెట్టటమే కాకుండా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పూర్తి గా దెబ్బతీశాయి. నిరుద్యోగం పెరుగుతూ వస్తున్నది. ప్రభుత్వంలో కానీ, ప్రభుత్వరంగ సంస్థల్లో కానీ నియాకాలు అన్నవి ఎండమావిలా మారాయి. ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడంతో ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. అత్యధిక మందికి ఉపాధిని కల్పిస్తున్న వ్యవసాయరంగ కుదేలవుతున్నది. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి భరోసా అన్నది లేకుండా పోయింది. అందుకే ప్రజలు విదేశాల బాటపడుతున్నారు. ఉపాధిని వెతుకుతూ వెళుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ అన్నట్లుగా ముంబాయి, బొగ్గుబాయి, దుబాయి అన్న చందంగా ప్రజల బతుకులు మారాయి. ఉపాధి కోసం ఇప్పటికీ గల్ఫ్ బాట



పడుతున్నారు. ఇక తెలుగురాష్ట్రాలను తీసుకుంటే తెలంగానలో కెసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప బిజెపి ఎజెండాలో మరో కార్యక్రమం లేదు. వచ్చేది తమప్రభుత్వమే అని ప్రచారం చేసుకోవడం మినహా మరో ప్రచారం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం పై కూడా ఇదే పంథాలో సాగుతున్నారు. ఎంతసేపు కెసిఆర్ కుటుంబ పాలన, అవినీతి అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో బిజెపి నేతలు ముందుకు సాగుతు న్నారు. ఒక్కటంటే ఒక్క సమస్య అయినా తీసుకుని కెసిఆర్‌తో చర్చించి..కేంద్రం నుంచి ఎలా పరిష్కారం సాధించా లో ప్రయత్నించిన దాఖలాలు లేవు. కిషన్ రెడ్డి మొదలు నేతలు అందరూ ఇదే పంథాలో నడుస్తు న్నారు. మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వ పాలన సాఫీగా సాగిపోతున్నదని, దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ప్రచారం చేసుకోవడం మినహా మరో కార్యక్రమం ప్రజల ముందు కానరావడంలేదు. ఎనిమిదేళ్లుగా ఏం సాధించారన్నది నిలదీస్తే నీళ్లు నమలడం తప్ప మరోటి కానరాదు. గత ఐదారేళ్లుగా నిరుద్యోగం బుసలు కొడుతున్నా పట్టింపు లేదు. బిజినెస్ టుడే నివేదిక ప్రకారం నోట్ల రద్దు తర్వాత ప్రభుత్వ ఏజెన్సీ నిర్వహించిన ఉపాధి మొదటి సర్వే నివేదిక ప్రకారం దేశంలో 17-జులై 2017లో సాధారణ నిరుద్యోగ స్థితి 6.1శాతంగా ఉంది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా అన్ని రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. రైతుల భూములను కార్పొరేట్ల స్వాధీనం చేయటానికి తెరవెనక ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. రైతాంగం పండించే పంటలకు న్యాయమైన ధరలు ప్రకటిం చడం లేదు. సేద్యపు ఖర్చులు పెరిగి రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. సేద్యాన్ని నష్టదాయకంగా మార్చి సాగు నుంచి రైతాంగం వైదొలగేలా కుట్రలు సాగుతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను ప్రైవేటీకరించటం పెద్ద సాగుతోంది. వాటిని అమ్మి వేయటం, అనేక పరిశ్రమలను మూసివేయటం చాలా ఉధృతంగా సాగు తోంది. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహిస్తే ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. సామాన్యలకు, చిన్నవ్యాపారులకు రుణాలు దక్కడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి తిరస్కరిస్తున్నారు. మోసగాళ్లకు,ఎగవేతదారులకు మాత్రమే బ్యాంకులు బార్లా తెరచి ఉన్నాయి. పరిశ్రమలు మూసివేత, అమ్మివేత వలన లక్షలాది కార్మికులు ఉద్యోగాలు కోల్పోవటమే కాకుండా వాటి ఆధారంగా బతికే పట్టణ పేదలు ఉపాధి కోల్పోతున్నారు. వీరంతా నిరుద్యోగులుగా మిగులు తున్నారు. మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వ పాలన బ్రహ్మాండవగా ఉందని సాగుతున్న సోషల్ మీడియాప్రచారం చూస్తే పాలనలోని డొల్లతనాన్ని గుర్తించవచ్చు. దేశం అభివృద్ధి బాటలో పయని స్తున్నదని పదేపదేగా ప్రచారం ప్రచారం తప్ప మరోటి కానరాదు. మోసేవాడికి బరువు తెలుస్తుందన్న సామెత మేరకు ...నిరుద్యోగంతో బాధపడుతున్న యువతకు, ఉపాధి దొరక్క అలమటిస్తున్న పేదలకు భారం ఏమిటో తెలుస్తుంది. నిరుద్యోగం, అప్పుల కారణంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. కార్పోరేట్ ప్రయోజనాలు కాపాడే మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించదని తేలిపోయింది. దేశీయ పారిశ్రామిక విధానాలు ప్రజల అవసరాలు తీర్చేలా లేవు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ప్రజలకు ఉద్యోగ, ఉపాధి లభించదు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు. ఇవన్నీ గుర్తించి ప్రభుత్వాలను నిలదీస్తే తప్ప మనుగడ సాధ్యం కాదు. పార్లమెంట్ సమావేశాల్లో ఇలాంటి సమస్యలపై చర్చకు స్థానం లేకుండా పోయింది. విపక్షాలు ఏ అంశం లేవనెత్తినా వాయిదా వేసి పలాయనం చిత్తగించే ప్రభుత్వం మననెత్తిన ఉందన్న విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. అక్కడ సమస్యలపై చర్చించాలి. చర్చలకు సమాధానం రావాలి. కానీ మోడీ వచ్చాక పార్లమెంటులో చర్చలకు తావులేకుండా పోయింది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సమాజములో కుళ్ళు కడిగిన మనిషి

రామాపురం గ్రామములో సనాతన సంప్రదాయానికి చెందిన పురోహితుడు మురళీధర్ ఉండేవాడు. చుట్టు పక్కల గ్రామాలకు అయ్యగారు అంటే తెలియని వారు లేరు. పెళ్లిళ్ల పెద్దన్నగా ఉండి సంబంధాలు కలిపి వివాహాలు జరిపించే వాడు. స్వామి కార్యం శుభ కార్యంతో కోటికి పడగ లెత్తినా, వేదమంత్రాలు ఉచ్చరించి, దేవుని సేవలు చేసినా, అతనికి సంతానం కలుగలేదని మనో వేదనకు గురి అయ్యేవాడు. మడి కట్టుకొని శుచి శుభ్రత పాటించి, ఇతరులను అంటరాని వారిగా చూసే, అతని బార్య అరుంధతి దేవుని కి పరమ భక్తురాలైనా, ఆమె నోములు ఫలించలేదు.

ప్రముఖ జ్యోతిష్య పండితుడు శ్రీ గంధం శ్రీనివాసరావు మాత్రం



దానికి పరిష్కారం చెప్పాడు." పూర్వ జన్మ లో చేసిన పాపము వలన సంతానం కలుగడం లేదని దాని నివారణ ఉపాయం కూడా చెప్పాడు". కాశీ పుణ్య క్షేత్రములో నెల రోజులవరకు నిష్ఠతో బార్య భర్తలు కలిసి విశ్వేశ్వరుడిని అభిషేకాలతో కొలిచారు. అరుంధతి కడుపులో పండంటి బిడ్డ పుడుతాడని చెప్పినా పురోహితులు తమ దక్షిణ పేర, ముక్కు పిండి డబ్బు వసూలు చేయడం ఆయనకు నచ్చలేదు. భక్తి కన్నా సంపాదనపైనే ఇక్కడి వారికి ఆసక్తి ఎక్కువనిపించింది. ఇంత్ పెద్ద పండితునికే ఇలా జరిగితే ఇక సామాన్యుల గతేమిటని ఆలోచించాడు. దేవుడి పై, జ్యోతిష్యం పై నమ్మకం క్రమేణా క్షీణించి పోయింది.

వారం రోజులకే అరుంధతి గర్భం దాల్చిన దన్న విషయం భర్త మురళీధర్ కు తెలియ గానే, ఆనందం కట్టలు తెంచుకున్నది. తాను ఉన్నత చదువులు చదువుకున్న వృత్తి మీద గౌరవముతో తండ్రి మాట కాదన లేక పూర్వం నుండి వస్తున్న పురోహిత్యం వై పు అడుగులు వేశాడు. పుస్తకాల పురుగు అయి సైన్స్ చరిత్ర , ప్రపంచ విషయాలు జీర్ణించుకొని, తర్కం వైపు దృష్టి మరల్చి వాస్తవాలను తెల్సుకొన్నాడు. మనిషి మతానికి అంటకట్టిన సనాతన సంప్రదాయాలకు మంగళం పాడటం మొదలెట్టాడు.

బార్య అరుంధతి ఆదివారం అమావాస్య రోజే పండంటి మగ బిడ్డ కు జన్మ నిచ్చిన పది మంది పలు రకాలు మాట్లాడిన

లోకం కాకులు అనుకొని, ఏ మాత్రం పట్టించుకోలేదు. హేతువాదముతో దీటుగా వారిని ఎదుర్కొన్నాడు. కొడుకు కు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని మానవతా విలువలతో కూడిన, మానవ సేవ చేయాలనే తపనతో " విజ్ఞానం "అని పేరు పెట్టాడు. పది సంవత్సరాలు పూర్తి నిండక ముందే " విజ్ఞానము "వెలిగి పోయేలా కాంతులు చిమ్మే వాడు . ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రశ్నలు సంధించి వారిని ఉక్కిరి బిక్కిరి చేసేవాడు. సమాజములో జరుగుతున్న కుళ్ళు విషయాలు తెలియాలని, లౌక్యం సంపాదించాలనే ఉద్దేశ్యం తో కొడుకును, అంతటా తనతో తిప్పే వాడు. ఒక రోజు ఒక భక్తుడు శివార్చన చేస్తూ, హార్ట్ ఎటాక్ తో చనిపోయినాడు. దేవుడే ఉంటే అతనిని ఎందుకు రక్షించ లేక పోయాడని, దేవుని గుడిలోనే అందరినీ నిలదీసి ఎండగట్టినాడు.

గంజాయి వనంలో తులసి మొక్కలా" వికసించడం తండ్రికి ఎంతో తృప్తి నిచ్చింది. మతాల ముసుగులో అబద్ధాలు దాగి ఉండడం, పబ్లిక్ గా జరిగే ఆరాధన కార్యక్రమములో రోగులను కాపాడే విధానం పచ్చి మోసమని అదే నిజం అయితే హాస్పిటల్ లో రోగులు కుప్పలు కుప్పలుగా ఎందుకు ఉంటారనే ? ప్రశ్నకు సమాధానం లేదు చదువుకున్న వారు కూడా దయ్యాలను చేతబడులను ఎందుకు నమ్ముతున్నారు అవి ఉన్నాయని నిరూపించారా ? అంటే అదీ లేదు.

కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో ఖగోళ శాస్త్రంలో పట్ట బద్రుడు అయి పరిశోధనా కేంద్రాలలో పని చేసి,తండ్రి స్ఫూర్తితో సమాజములో మానవ హక్కులను కాపాడుటకు సంకల్పించి విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు.

తండ్రికి తరగని ఆస్తి ఉంది. ఉద్యోగం చేసి డబ్బు సంపాదించాలని ఆశ ఎంతమాత్రం లేదు. అంటరాని వారిగా పిలువబడే కుటుంబం లో రూప అనే అమ్మాయి తనను ఎంతో ప్రేమించు తున్నదని ఆమెను పెళ్లి చేసుకోనుటకు సిద్దముగా ఉన్నానని తండ్రి తో చెప్పగా ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. మత అధికారులను పీఠాధిపతులకు బాబాల కు రాజకీయాలతో సంబంధాలు ఎందుకు ? అతీంద్రియ శక్తులు ఎక్కడ దాగున్నాయి ?" రుజువు చెయ్యాలని సవాల్ విసిరాడు. మనిషిలో ఆలోచనలు రేకెత్తించే ప్రశ్నలు వేసి ఎందరికో కనువిప్పు కలిగించాడు. తండ్రి మురళీధర్ తన కలలు సాకారం అవుతున్నాయని సంతోష పడే వాడు.

కరోనా తో తల్లి దండ్రులు చనిపోతే ఆ ఇల్లునే "విజ్ఞాన కేంద్రముగా" మార్చి మానవత్వం పరిమళించే లా పౌరహక్కుల కు వైజ్ఞానిక స్పృహ కు పెద్ద పీట వేసి సమాజములో కుళ్ళును కడిగేసి నాడు అతనితో చేతులు కలిపిన హేతువాద మేధావులు కూడా కీలక పాత్ర వహించారు. మానవీయ విలువలు వికసింప చేసిన ఘనత విజ్ఞానం కే దక్కింది

- పూసాల సత్యనారాయణ
హైదరాబాద్, 9000792400

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి

## నవంబర్ 26... భారత రాజ్యాంగ ఆమోదిత దినం

**రాజ్యాంగ స్ఫూర్తితో రాజకీయ నాయకులు మెలగాలి**

**ప్రజలు చైతన్యవంతులైతేనే రాజ్యాంగ ఫలాలు**

నవంబర్ 26 ప్రత్యేకతను సంతరించుకుంది. దీనిని జాతీయ "న్యాయ దినోత్సవం"గా జరుపు కుంటున్నారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినంగా జరుపుకునే ఈ దినాన్ని రాజ్యాంగ దినోత్సవమని, సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధి కారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా




ఉండేందుకు, సర్వసత్తాక సార్వ భౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.

రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలు గుల్లో సర్వసత్తాక సార్వభౌమా ధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి.

అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతఅత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసు కోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు.

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్దం చేశారు.

రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబి చాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కఠిషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది.

అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కఠపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.

2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది.

ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించ లేదు.

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ రాజ్యాంగం ఏర్పడిన 66ఏళ్ల తర్వాత తొలిసారిగా రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని నవంబర్ 26, 2015న జరుపుకుంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అలా 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం.

రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తఅత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయవవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు.

ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయ మూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కార ణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహి స్తున్నా రనేది వాస్తవం. అయితే న్యాయ వాద వఅత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారిం చడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కఠిషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# బాధిత కుటుంబాలకు పరిహారంపై హైకోర్టు ఆక్షేపణ

**మోర్బీ వంతెన కుప్పకూలిన ఘటన**

**తగిన విధంగా పరిహారంచెల్లించాలని ఆదేశాలు**

**అహ్మదాబాద్,నవంబర్25:** గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వంపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఇటీవల మోర్బీ వంతెన కుప్పకూలిన అత్యంత విషాదకర ఘటనలో మృతుల కుటుంబ సభ్యులకు ప్రకటించిన పరిహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రభుత్వ తీరును నిలదీసింది. ఈ పరిహారం ఏ మూలకూ చాలదని ఆక్షేపించింది. అంతులేని విషాదంలో మునిగిన కుటుంబాలను ఆదుకునే తీరు ఇదేనా అని నిలదీసింది. వాస్తవమైన, సముచితమైన పరిహారం అందజేయాలని ఆదే శాలు జారీ చేసింది. ఈ ప్రమాదంలో గాయపడినవారికి అందజేసిన పరిహారంపైనా న్యాయ స్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆప్తులను కోల్పోయి అనాథలుగా మిగిలినవారికి నెలకు రూ.3000 చొప్పున అందజేస్తా మని ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏమాత్రం చాలదని పేర్కొంది. ఈ మొత్తం కనీసం పిల్లల యూనిఫామ్స్, పుస్తకాలు కొనుగోలుకు కూడా సరిపోదని తెలిపింది. ఈ విషాదకర ఘటనలో ఏడుగురు పిల్లలు తల్లిదండ్రు లను ఇద్దరినీ కోల్పోయి అనాథలుగా మిగిలారు. మరో 12 మంది చిన్నారులు తమ తల్లిదండ్రుల్లో ఒకరిని కోల్పోయారు. అనాథ పిల్లలకు ప్రకటించిన మొత్తాన్ని కనీసం రెట్టింపు చేయాలని లేదా తక్షణం కనీసం రూ.10 లక్షల మొత్తాన్ని అయినా అందజేయాలని ఆదేశించింది.



ఈ ప్రమాదంలో బాధితులైనవారి పూర్తి వివరాలను, వారికి పరిహారం అందజేసే విధానానికి సంబంధించి సమగ్ర నివేదికతో అఫిడవిట్ దాఖలు చేయాలని కూడా న్యాయస్థానం ఆదేశించింది. మృతుల జాబితాలో బాధితుల వివరాలను కులాల వారీగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనడంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి విషాదకర ఘటనల్లోనూ కులాల ప్రస్తావన అవసరమేంటని నిలదీసింది. గత అక్టోబరు 30న మోర్బీ వంతెన కూలిన 130 మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. అలాగే గుజరాత్‌లోని అన్ని వంతెనల పరిస్థితిపై సర్వే నిర్వహించి ఆ వివరాలను కోర్టుకు సమర్పించాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# అటవీ అధికారి హత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

**ఎనిమిదేళ్లలో ఒక్క హామీ నెరవేరలేదు : వైఎస్ షర్మిల విమర్శలు**

**హన్మకొండ,నవంబర్25:** ఎనిమిదేళ్లలో సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎఫ్ఆర్ వో శ్రీనివాస్ హత్యకు ప్రభుత్వమే కారణమని ఆమె విమర్శించారు. బంగారు తెలంగాణ అని చెప్పి మద్యం తెలంగాణ చేశారని అన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ అని చెప్పి.. మొత్తం వడ్డీ వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడెకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతులకు ఉచిత ఎరువులు, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు.. అన్నీ ఉత్తమాటలేనని షర్మిల ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిలో వైఎస్సార్? పాత్ర కీలకమని షర్మిల అన్నారు. ములుగులో వైఎస్సార్? ఉన్నప్పుడే దేవాదుల ప్రాజెక్టు 50 శాతం పూర్తయ్యిందని.. దీనికోసం సీఎం కేసీఆర్ చేసిందేమి లేదన్నారు. దేవాదుల ప్రాజెక్టును రూ. 6500 కోట్లతో తలపెట్టింది వైఎస్సారే నని ఆమె గుర్తు చేశారు. అప్పుడే 2 లక్షల



ఎకరాలకు నీళ్లు అందాయని చెప్పారు. తాను సీఎం అయితే నిరుద్యోగుల ఉద్యోగం కోసమే తొలి సంతకం చేస్తానని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని చెప్పారు. ప్రతి పేద కుటుంబం కోసం చివరి నిమిషం వరకు సేవ చేసుకుంటానని తనకు ఒక అవకాశం ఇవ్వాలని షర్మిల కోరారు.

## పోడు వ్యవసాయం పేర నరమేధానికి కారణం

# ఓట్ల రాజకీయమా?



(దేవనపల్లి వీణావాణి)

**(ఫారెస్ట్ అధికారి హత్య నేపథ్యంలో ఒక మనసున్న మనిషి ఆవేదన)**

- ఒక ఫారెస్ట్ ఆఫీసర్ హత్య
- సామన్యులకు దిక్కులేదు
- అటవీ అధికారులకు రక్షణ లేదు
- అంతా రాజకీయ క్రీడలో భాగమేనా ?
- గిరిజనుల పేర మోసం చేస్తున్నది ఎవరు? మోసపోతున్నది ఎవరు?

ఆదివాసులు, అడవికి మధ్య విడదీయరాని సంభందం ఉన్నట్లే, ఆటవీ అధికారులు వారితో ముడిపడి ఉన్నారు.మ ఓంనాటి శ్రీనివాస్ రావు హత్య వెనుక ఉన్న చారిత్రక కారణాలు, నిజాలు పరిశీలిస్తే ఎన్నో నిజాలు బయాతపడుతాయి. రాజాకేయ, ఓట్ల కారణాలకు ఆటవీఎ అధికారులు, సామాన్యులు బాలఉతున్నారు. ఇవి కథలు కాదు. నిజాలు.





1980ల పరిస్థితి చూద్దాం. అనగనగా ఒక అడవి..అక్కడ కొంతమంది సంప్రదాయ గిరిజనులు, వాళ్లకు ఫారెస్ట్ గార్డు తెలుసు. సారుకు అప్పుడప్పుడు కోళ్లను, వడ్లను ఇవ్వడం వాళ్లకు తెలుసు..బదులుగా ఫల సాయం సేకరించుకోవడం , అవసరం ఉన్నంత వరకు పంట తీసుకోవడం..కుటుంబం పెరిగినా కొద్దీ పిల్లలు అడవి పల్లె విడిచి వెళ్ళడం ..ముందు నుంచి ఉన్నవాళ్లు అడవిలోనే కలిసిపోవడం..

1980-90 ప్రాంతంలో అడవిలోకి పోరకల దొరల రాక, అడవిలోకి వెళ్లాలంటే అటవీశాఖ ఉద్యోగులకు భయం, రక్షణ ఒక్కటే ఫారెస్ట్ గార్డు విధి. ..మొక్కలు పెంచడం తక్కువ.. అప్పుడే వచ్చిన అటవీ విధానం గిరిజనులను కలుపుకుపోవాలే అన్నది. అటవీ గ్రామాలు పోరకల దొరల చేతుల..తుపాకులు గార్డు చేతి నుంచి గోడౌన్ కు చేరాయి. గార్డు.. నిరాయుధుడు.

పోరకల దొరల అభయం తోటి విస్తఅతంగా టేకు వనాల స్మగ్లింగ్.....అడ్డు వస్తె అటవీ అధికారి ఎంతటి వాడైనా చంపేయడం..దాడులు.. పోలీసులు , పోరకల దొరలు, గిరిజనులు, కోవర్టులు, ఎంకౌంటర్లు భయపడ్డ ప్రజలు మళ్లీ పట్టణాలకు , యువకులు బీవండి, బంబాయికి, దుబాయి, మస్కట్. తగ్గిన అటవీ ఆక్రమణలు, సహజంగా పెరిగిన అడవి. స్మగ్లింగ్ వల్ల అటవీ అధికారి పై దాడి, హత్య ...

**ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి అటవీ యాజమాన్యం విధానం :**

ప్రపంచ బ్యాంక్ మన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రవేశ పెట్టిన నాలుగు ప్రధాన కార్యక్రమాలలో ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి అటవీ యాజమాన్యం (1990-2000) ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని, గిరిజనులను ఒప్పించి , గిరిజనులను పోరకల దొరల ప్రభావం నుంచి బయట పడవేయడానికి ఆర్థిక అభివఅద్ధి మాత్రమే సాధనమని అటవీ శాఖ , గిరిజనులు సమన్వయంతో వేల ఎకరాల యూకలిప్టస్ తోటలు పెంచింది . లాభం లో యాభై శాతం వారికే ఇచ్చింది. మిగిలిన యాభై శాతం తో వారి గ్రామాలలో అభివఅద్ధి పనులు చేసింది. యూకలిప్టస్ తోటలలో పని కల్పించి ఉపాధి పెంచింది. అటవీ శాఖకు, గిరిజనులకు ఘర్షణ తగ్గింది. కొత్తగా అడవులు పెరిగాయి. పోరకల దొరలకు కొత్త రిక్రూట్‌మెంట్ తగ్గింది. అయినా టేకు వనాల స్మగ్లింగ్ .. ఇప్పుడు దీనికి వైట్ కాలర్ back-up అదే సమయంలో IT సెక్టార్ కొత్త వూపు తో కొత్త ఆశ... సామాన్యునికి చేరువైన అమెరికా విమానం టికెట్, చదువుల మీద గ్రామ ప్రజ నమ్మకం, విస్తారంగా పిల్లల బడి బాట, పెద్దల బతుకు బాట...

**పట్టణాలకు చేరుకున్న ప్రజలు, పెరిగిన అడవులు..**

పోరకల దొరలు దంతెవాడకు...2000-2010 మధ్య కాలంలో వెళ్లివయారు. గిరిజన గ్రామాలలో ప్రభుత్వం భద్రత పై చెయ్యి సాధించింది. ఐటీ వూపు కొనసాగింపు తో కొత్త ఆశలతో యువత నగరాల దారి పట్టింది. దశాబ్దం మధ్యలో అటవీ హక్కుల చట్టం 2006..దాని లెక్క వేరే.. లక్ష్యం వేరే..ప్రభుత్వం అమలుకు నిర్ణయించింది. ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి అటవీ యాజమాన్యం విధానం లేక పోయి ఉంటే, మాకూ హక్కు పత్రం వచ్చేదని భావించిన గిరిజనులు , తాము పెంచిన వేలాది ఎకరాల అడవిని రాత్రి కి రాత్రి నరికివేయడం మొదలుపెట్టారు.

కొత్త , పాత అడవుల్ని నరకడం, అడ్డు వస్తె దాడులు. అయినా ఎక్కడిక్కడ హక్కు పత్రాల జారీకి ప్రభుత్వం పూనుకోంది.

సమస్య దాదాపు పరిష్కారం అవుతుందనుకొనే దశలో మళ్ళీ యువత అడవి దారి పట్టారు. ఉన్నవాళ్లు అడవిలో, వలస పోయిన కార్మికులు మళ్లీ ఊర్లకు...పిల్లలు పట్టణాలకు మరో వైపు దంతెవాడ, ఛత్తీస్ గడ్ ల్లో సల్వాజుడుం..అడవంతా రక్తం.. అక్కడ ప్రజల్లో భయం, అశాంతి ...అక్కడి నుంచి ప్రజల వలస..వారే గుత్తి కోయలు. అదవిజనాల తెగల నిష్పత్తిలో మార్పు. గుత్తి కోయాల పెరుగుదల.

**వీటికి రెండు కారణాలు.**

1. పోరకల దొరల ఉనికి కాపాడుకోవడానికి తిరిగి ఆ మూలాలను తిరిగి ప్రవేశ పెట్టడం.
2. కొంతమంది అయినా ప్రాణాలతో ఈ ఆడావిలో బాటకాలనుకోవడం.

వలసలు - అడవి ఆక్రమణ విధానం

అడవిలో నీటి వసతి ఉన్న చోట స్థావరం ఏర్పరచుకోవడం, కొంచం కొంచం అడవిని నరికి గుడిసెల స్థాపన

ఇక్కడ ఫారెస్ట్ గార్డు వస్తాడు..వద్దంటాడు..బెదిరింపులు వస్తాయి. కేసు పెడతాడు..కానీ ఖాళీ చేయించలేక పోతాడు.

కొంచం గా ఉన్న సాగు పెరుగుతుంది. ఒక గుడిసె పది గుడిసెలు అవుతాయి.గూడెం అవుతుంది.

ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఉపాధి హామీ కార్డు, గిరిజనుల కార్డు, ఓటరు కార్డు, రేషన్ కార్డులు వారిని వెతుక్కుంటూ వస్తాయి.

మొత్తం గుండు గుత్తగ ఒక్కో మనిషి. మీద లక్ష వరకు ఖర్చు.. (ఎవరు పెడుతున్నారు?) స్థానికంగా ఉన్న పేద వాడు, వికలాంగుడు , విధవరాలు, వఅద్దులు , రైతు , సర్టిఫికెట్ కోసం వేచి ఉన్న విద్యార్థి ఆయా కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉంటారు . వారికి రావు..కానీ వీరికి మాత్రం క్షణాల్లో వస్తాయి.

అటవీ అధికారిని చూసి అప్పటిదాకా భయపడిన సో కాల్డ్ ఆక్రమణ దారుడు, ఇప్పుడు అతని ముందే గల్లా ఎగరెస్తడు, అవసరమైతే గల్లా పట్టుకుంటాడు..వారికి అండగా మన దయగల పొలిటీషియన్ అక్కా...అన్నా ... మీటింగులు పెట్టిమరీ ఫారెస్ట్ వాన్ని కొట్టండి, చంపండి,, అంటారు..

జెండా కింద మన మంతా ఒక్కటే అని భ్రమించిన స్థానిక గిరిజనులు కూడా వత్తాసు పలుకుతారు. స్థానిక గిరిజనుల ఎస్టీ కార్డు దుర్వినియోగం అవుతుందని తెలియని గాంధారి రూపాలు

అది రెవెన్యూ స్థలానికి దగ్గర ఉన్నది అయితే రెవెన్యూ శాఖ పక్కన ఉన్న గ్రామ పంచాయితీ పేరు మీద హాబిటేశన్ గా ప్రకటిస్తుంది. ఐటీడీఏ పరిధి అయితే గిరిజన ఆవాస గ్రామం అని బోర్డు పెడుతుంది . ఆవాస గ్రామ ప్రకటన, గెజిట్ నోటఫికేషన్ వంటివి ఇప్పుడు వారికి గుర్తు రావు, అవసరం లేదు.

ఉన్నతాధికారుల, ఆపై అధికారుల ఒత్తిడి కింద ఉన్న అధికారి అనాథ..నాకెందుకు లెమ్మని తిట్లను భరిస్తూ ...తన సర్వీసు వెళ్ళ దీసుకుంటాడు. ..ఒక వేళ ఏదో పోరాడదామని వెళ్తాడు..గొడ్డలి చేత నరకబడతాడు.( షహీద్ గంగయ్య , ఫారెస్ట్ రేంజ్ అధికారి)

కేసు నడుస్తుంటుంది..ఇంకొన్ని ఆవాస గ్రామాలు ఏర్పడతాయి.. కరెంటు ఆఫీస్ కరంట్ ఇస్తది.. నీళ్ళ ఆఫీస్ నీళ్ళు, ఇస్తుంది.. ఇవి ఎవరూ ఇయ్యక పోయినా NGO, అందులోనే ఉన్న గుడిసె లో బతుకు పాఠాలు చెప్తూ చర్చి ద్వారా సోలార్ లాంతర్లు, దుప్పట్లు, టీ షర్టులు అందేలా చేస్తుంది ఓట్ల కోసం క్యూ కడతారు... సంప్ర దాయ గిరిజనుడు ఎవరో అటవీ అధికారి జుట్టు పీక్కొని మరీ అలసిపోతాడు. రైతు బంధు పథకం కింద డబ్బు వస్తుంది .కొన్ని కలర్ జిరాక్స్ కాపీలకు కూడా బ్యాంక్ వాళ్ళు లోన్ ఇస్తాడు.. లోన్ ఇచ్చేటప్పుడు ఈ హక్కు పత్రం కలిగినవాడు నిజమైన అర్హుడేనా గిరిజన శాఖనూ అడగడు, ఫారెస్ట్ వారిని అడిగడు..

మానవ హక్కుల సంఘం తన ఉనికికాపాడు కుంటుంది.. వారికి ఏ హానీ చేయరాదని ఆర్డర్స్ ఇస్తుంది. ఖాళీ చేయిస్తే. వాయింపు లు తప్పవని హెచ్చరిస్తుంది..

**ఓట్ల గాలానికి బుజ్జగింపు చేపలు**

2010-20 మధ్య కాలం నాటి పరిస్థితులు పరిశీలిద్దాం గొప్ప అడవి గొలుసు కార్యక్రమం మొదలు అవుతుంది వీలైనన్ని కొత్త అనధికారిక ఆవాసాలను అడవిగొలుసు కిందకు తెస్తారు. పెద్ద ఆసామి సూట్ కేస్ పట్టుకొని న్యాయం చేస్తానని అంటాడు.. అంతకన్నా పెద్ద ఆసామి మీటింగులు పెట్టీ ఫారెస్ట్ వాన్ని కొట్టి తరమండి అని పిలుపు ఇస్తాడు.. ఇంకా పెద్ద ఆసామి మీరు భయ పడ కండి చట్టం పరిధి లోకే తెస్తాను అంటాడు.. పెద్ద ఫారెస్ట్ అధికారికి ఏం చేయాలో తోచదు..

**ఇంతకీ, ఈ అటవీ హక్కుల చట్టం ఏం చెబుతుంది?**

2005కు ముందు సాగులో ఉన్న గిరిజనులకు ఒక కుటుం బానికి (వ్యక్తికి కాదు) పది ఎకరాలకు మించకుండా హక్కు పత్రం ఇస్తే వారి బతుకు ఏదో వారు బతుకుతారు అంటుంది. గిరిజనులు కాకపోతే కనీసం 2005 నుంచి వెనక్కి మూడు తరాలు అక్కడ ఆ అడివి మీద ఆధార పడితే వారిని కూడా చట్టం గుర్తించి హక్కు పత్రం ఇచ్చి బతకనివ్వండి అంటుంది..

**ఇప్పుడు పెద్ద ఆసామి ఇచ్చిన మాట ప్రకారం అర్హత చూద్దాం**

**ప్రశ్న :1.ఆక్రమదారులు ఎప్పుడు వచ్చారు ?**

జవాబు: 2010-20ల మధ్య చట్టం 2005 ముందు కనీసం ఒక తరం ఉన్నవారిని గుర్తించమని చెప్తుంది. అంటే ఇప్పటికి కనీసం 30-40 యేళ్ళ నుంచి కాస్తు లో ఉన్నవాళ్లు

**ప్రశ్న 2. వారు సంప్రదాయ గిరిజనులా?**

జవాబు:కాదు..వలస వారు.. వారు వారి స్వ రాష్ట్రం లో బీసీలు

**ప్రశ్న 3:.మరి ఎందుకు స్థానిక గిరిజనులు అడ్డుకోవడం లేదు..?**

జవాబు: వారి నాయకులకు తెలియదో, తెలియనట్టు ఉంటారో నాకు తెలియదు.. వారి లోని సామాన్యులకు ఈ లోతులు తెలియవు..అని మాత్రం చెప్పగలను.

**ప్రశ్న 4: మరి సోషియో ఎకనామిక్ సర్వేలు, ఐటీడీయే స్కీములు, వాటి నివేదికలు.. జనాభా లెక్కలు, ?**

జవాబు: మీరు నమ్మినంత నిజం..!

**ప్రశ్న 5: మరిప్పుడు శాటిలైట్ సర్వే చేస్తే మంచిదేగా.. ఎవరికి అర్హత ఉంటే వారి కి లాభం జరుగుతుంది. ఎవరు అర్హులు కాదో వారిని ఈ అంశంతో నే అడవి ఆక్రమణ నుంచి తొలగించవచ్చు?**

జవాబు: అవును ..ఇది ఆ ఆక్రమణ దారునికి తెలుసు.. అందుకే ఫారెస్ట్ అధికారి గొంతుమీద గొడ్డలి వేటు పెట్టాడు

**ఇది కథ...(నిజం)**

ఒక గంగయ్యది. ఒక శ్రీనివాస్‌ది. రేపు ఎవరిది..??? కొన్ని ప్రసార మాధ్యమాలలో. శ్రీనివాసు హత్య మీద , పోడు భూముల మీద చర్చ చూసి.... జర్నలిస్టు ల మీద విరక్తి కలిగి, తోచినట్టు ఊహించుకునే సామాన్యుడి చెవిలో నిజం చెప్పవలసిన బాధ్యత కలిగిన వ్యక్తిగా ఈ పోస్టు రాస్తున్నాను.

దయచేసి మీ అర్థ నిర్ధారణలతో ప్రజలను పక్క దోవ పట్టించకండి..అన్నం పెట్టిన అడవి కోసం ఎన్ని సార్లు అయినా చచ్చి పోవడానికి సిద్ధంగా ఉన్నాం.

---

## ఐటి అధికారిపై కేసులో హైకోర్టు స్టే

**హైదరాబాద్,నవంబర్25(ప్రజామంటలు):** ఐటీ అధికారిపై కేసులో హైకోర్టు 4 వారాలు స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశించింది. మంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి ఫిర్యాదు మేరకు.. ఐటీ అధికారి రత్నాకర్‌పై బోయినపల్లి పీఎస్‌లో కేసు నమోదయింది. ఐపీసీ సెక్షన్ 384 కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు అయింది. దీంతో తనపై కేసును కొట్టివేయాలని కోరుతూ ఐటీ అధికారి రత్నాకర్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం స్టే ఇస్తూ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.మంత్రి మల్లారెడ్డి నివాసంలో 48 గంటలు సోదాలు జరిగిన తర్వాత అర్ధరాత్రి హైడ్రామ జరిగింది. ఐటీ అధికారులు సంతకాలు పెట్టించుకోవడంలో తమకు మోసం జరిగిందని చెబుతూ మంత్రి కుమారుడు భద్రారెడ్డి ఐటీ అధికారి రత్నాకర్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ కేసును సవాల్ చేస్తూ అధికారి హైకోర్టులో ఫిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ వాదనలు జరిగాయి. ఇరువైపు వాదనలు విన్న అనంతరం హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో

# సిట్ విచారణ

**సిట్ ఎదుట హాజరైన లాయర్ ప్రతాప్ గౌడ్**

**హైదరాబాద్,నవంబర్25(ప్రజామంటలు):** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. మరో నలుగురికి నోటీసులు ఇచ్చారు. 41ఏ సీఆర్పీసీ కింద నోటీసులు అందుకున్న అంబర్ పేటకు చెందిన లాయర్ పోగులకొండ ప్రతాప్ గౌడ్‌తో పాటు.. నంద కుమార్ భార్య చిత్రలేఖ విచారణ కోసం సిట్ ఎదుట హాజరయ్యారు. బంజారాహిల్స్ లోని



కమాండ్ కంట్రోల్ సెంటర్ కు తొలిత ప్రతాప్ గౌడ్ రాగా.. కాసేపటికి నందకుమార్ భార్య చిత్రలేఖ వచ్చారు. ఫాం హౌస్ కేసుకు సంబంధించి సిట్ అధికారులు వారి నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఈ వ్యవ హారానికి సంబంధించి వివిధ కోణాల్లో ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా నందకుమార్ ఆర్థిక లావాదేవీలపై ఆయన భార్య చిత్రలేఖను ప్రశ్నించే అవకాశముంది. ఇదిలా ఉంటే సిట్ నోటీసులను సవాల్ చేస్తూ అడ్వొకేట్ ప్రతాప్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే తదుపరి ఆదేశాల వరకు ప్రతాప్ గౌడ్ ను అరెస్ట్ చేయవద్దని స్పష్టం చేసింది.


---

## విపక్షాలను బెదిరించేందుకే

# ఈడీ, ఐటీ దాడులు

- రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న మోదీ
- బండి సంజయ్‌వి దొంగ ఏడుపులన్న కూనంనేని

**హనుమకొండ,నవంబర్25(ప్రజామంటలు):** భవిష్యత్‌లోనూ టీఆర్ ఎస్‌తో కలిసి పనిచేస్తాం... కానీ అది టీఆర్ఎస్ చేతిలోనే ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటే తప్ప ముందుదకు సాగలేమన్నారు. శుక్రవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీపై ఇలాగే పోరాటం చేస్తేనే తమమద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికారపిపాసిలా తయారయ్యారని విమర్శించారు. దేశంలో అరాచకం కొనసాగుతోందని... డిక్టేటర్ లాగా మోదీ పాలన ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో కూడా ఇలాలేదని తెలిపారు. ప్రతిపక్ష ముక్త్ భారతే మోదీ విధానమని మండిపడ్డారు. ఎనిమిది రాష్ట్రా ప్రభుత్వాలను కూల్చివేశారని... తెలంగాణలో విఫలయత్నం చేశారన్నారు. ఈడీ, ఐటీ, ఎలక్షన్ కమిషన్, జుడీషియరీ ఉపయోగించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.విపక్ష నేతలను లొంగతీసుకునేందుకే ఈడీ దాడులని ఆరోపించారు. పోసాని మురళీకృష్ణకు నకలు బండి సంజయ్ అని... చట్టాలు తెలియని అజ్ఞాని బండి సంజయ్ అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేల ఎరకేసులో అమిత్ షాను రప్పిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయన్నారు. అమిత్ షా కు సిట్ ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సీపీఐ వర్సెస్ బీజేపీ గా పోటీ చేద్దాం, దమ్ముంటే రా బండి అంటూ సంజయ్‌కు సవాల్ విసిరారు. ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్ రావు హత్యను ఖండిస్తున్నామన్నారు. పోడు భూముల



సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. రాజ్యాంగ, స్వతంత్ర, ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయ ప్రయోజ నాల కోసం కేంద్రం దుర్వినియోగం చేస్తున్నదని కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశంలో ఆటవిక రాజ్యం సాగు తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రత్యర్థి పార్టీల నాయ కులను లొంగదీసుకొనేందుకు వ్యవస్థలను కేంద్రం దుర్విని యోగం చేస్తుంటే, దానిని తట్టుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే పని చేయాల్సి వస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో మంత్రులు గంగుల కమలాకర్, సీహెచ్ మల్లారెడ్డిపై ఈడీ, ఐటీ దాడులు రాజకీయ ప్రేరేపితమేనని ఆరోపించారు. ఎమ్మెల్యేల కోనుగోలు వ్యవహారంలో బీజేపీ నేత బీఎల్ సంతోష్‌కు సిట్ నోటీసులిస్తే.. బండి సంజయ్ ఎందుకు ఏడుస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం సాయి బాబా, వరవరరావు వంటి వందల మందిని జైళ్లలో మగ్గేలా చేస్తే ఎందుకు కన్నీళ్లు పెట్టలేదని నిలదీశారు.

బీఎల్ సంతోష్ ఎందుకు సిట్ ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఆయనేమైనా రాజ్యాంగానికి, వ్యవస్థకు అతీతుడా? అని నిలదీశారు. ఎంఎల్ఏల కొనుగోలు వ్యవహారంతో తమకు సంబంధం లేదని చెప్పిన బీజేపీ, ఆ కేసును సీబీఐకి ఇవ్వాలని పిటిషన్ ఎందుకు వేసిందని ప్రశ్నించారు. గత ఎనిమిదేండ్లలో ఈడీ మూడు వేలకుపైగా సోదాలు చేసిందని, అందులో ఒకటైనా నిరూపితమైందా? అని నిలదీశారు. ఈడీ సోదాలు చేసిన వ్యక్తుల్లో ఒకరైనా బీజేపీ నాయకులు ఉన్నారా? అని ప్రశ్నించారు.

## అభివృద్ధిని చూసి టిఆర్ఎస్‌లో చేరికలు: మంత్రి

**నల్లగొండ,నవంబర్25(ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి టీఆర్ఎస్ పార్టీలో ఉత్సాహంగా చేరుతున్నారని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం శాలిగౌరారం మండల కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులతో పాటు సుమారు వెయ్యి మంది టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తో కలిసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. అనంతరం మండల



కేంద్రంలో ర్యాలీ నిర్వహించి శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు.

---

## తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు

- ఆర్థిక వనరులను కట్టడి చేసే కుతంత్రాలు
- ఐటి దాడులు బిజెపి కుట్రలో భాగమే
- కేంద్రం వైఖరి మారకుంటే గుణపాఠం తప్పదు
- ఘాటుగా హెచ్చరించిన మండలి ఛైర్మన్ గుత్తా

**నల్లగొండ,నవంబర్25(ప్రజామంటలు):** తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వనరులను కట్టడి చేయాలని కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఐటీ రైడ్స్ బీజేపీ వ్యూహంలో భాగమేనని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం బీజేపీ ఐటీ రైడ్స్ పేరుతో మంత్రులను ఇబ్బంది పెడుతోందని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం వైఖరి మార్చుకోవాలన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలంటే.. అభివృద్ధి చేసి చూపించాలని, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. ప్రజలకు మంచిచేస్తే వారే అందలం ఎక్కిస్తారని అన్నారు. అడ్డదారులతో ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు. అయితే అధికారం కోసం బీజేపీ తప్పుడు విధానాలు అవలంబిస్తున్నదని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఎంతకైనా తేగించెలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. నల్లగొండలోని తన నివాసంలో



ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ఆర్థిక వనరులను కట్టడి చేయాలనే దురాలోచనలో ఉందని చెప్పారు. ఇది ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగించే చర్య అని మండిపడ్డారు. కేంద్ర తన పరిధిలో ఉన్న అన్ని శాఖలతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నదని, వ్యక్తిగత కక్షకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీలో రాష్ట్రానికి రావలసిన వాటా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర వైఖరి మారాలని సూచించారు. తెలంగాణకు డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే అభివృద్ధి చేసి చూపించాలని, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలన్నారు. దానికి విరుద్ధంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి లబ్ధిపొందాలని చూస్తున్నారని వెల్లడించారు. ఐటీ, ఈడీ, సీబీఐలతో బీజేపీ యేతర నాయకులను ఇబ్బందులకు గురిచేస్తుం దన్నారు. సిద్ధాంతపరంగా కేంద్ర పరిపాలన జరగడం లేదని, ప్రజా స్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు ప్రజల మన్నన పొందాలని చెప్పారు.

## డబుల్ ఇళను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

**మహబూబాబాద్,నవంబర్25(ప్రజామంటలు):** నలభై ఏండ్ల రాజకీయ జీవితంలో ప్రజల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినన్ని మంచి పనులు మరెవరూ చేయలేదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. డబుల్ ఇళ్లతో పేదలకు అండగా నిలిచారని అన్నారు. మహబూబాద్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం నాంచారి మదూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం లో మంత్రి పాల్గొన్నారు. 30 ఇండ్లను లబ్దిదారులకు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్న ఒక్కో డబుల్ బెడ్‌రూమ్ ఇంటి విలువ దాదాపు రూ.25 లక్షలు ఉన్నదని మంత్రి ఎర్రబెల్లి చెప్పారు. కేసీఆర్ చేస్తున్న మంచి పనులను గుర్తించి ఆయనకు అందరూ బాసటగా నిలబడాలని కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం

**తరిగొప్పుల నవంబర్25 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్వీనర్ మాట్లాడుతూ..... ప్రజాస్వామ్యంలో ఓటు ఒక



పదునైన ఆయుధం కావున 18 సంవత్సరాలు నిండిన నవ యువత, విద్యార్థులు నూతనంగా ఓటు హక్కును నమోదు చేసుకొని ఈ మహా యజ్ఞంలో దేశ భవిష్యత్తు అభివృద్ధి దిశలో ప్రయాణించే నిర్ణయాలలో భాగస్వామ్యం కావాల్సిందిగా అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క ఓటు హక్కును నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మచారి, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ నర్సింహారెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ ప్రసాద్, జంగ వీరకుమార్ కొన్నె రాజు, బెల్లం రరమేష్, సిలువేరి వెంకటేష్, పెద్ద బోయిన రాజు, కావాటిరాజు, మేకల కిష్టయ్య, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందజేత

**హుజురాబాద్ నవంబర్ 25 (ప్రజామంటలు):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హాకీ క్రీడాకారుడు సొల్లు స్వామి కుటుంబ సభ్యులకు శుక్రవారం సామాజిక సహాయకర్త వద్దినేని రవీందర్రావు 10వేల ఆర్థిక సహాయం హుజురాబాద్ ప్రభుత్వ




ఉన్నత పాఠశాల మైదానంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.... అభాగ్యులకు అండగా నిలవడానికి రవీందర్రావు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింత శ్రీనివాస్, మక్కపెల్లి రమేష్, సమ్మయ్య పిఈటి రవికుమార్, మౌటం రాంకుమార్, సమ్మయ్య, వెంకటేష్, సంపత్, విద్యానంద్, క్రీడాకారులు తిరునగరి శ్రీనివాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాలు

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా జిల్లా వెల్ఫేర్ అధికారిని జే. జయంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రిన్సిపాల్ కోర్టు జడ్జి శ్రీమతి శైలజ. మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఏసిపి దేవేందర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.... ఆడవారు ఎదుర్కొంటున్న హింసలు, సమస్యలు గుర్తించి వాటిని సఖి సెంటర్ ద్వారా పరిష్కారం చూపడం, లేదా రాజ్యాంగంలో ఉన్న చట్టాల ద్వారా న్యాయం పొందవచ్చు అని ప్రస్తుతం సమాజంలో లింగ వివక్షత లేకుండా మహిళలు అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తా సమస్యలను




అధిగమిస్తున్నారని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లాలో ఉన్న సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి భరోసా కల్పించడం చేస్తూ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థాయి వరకు అవగాహన కల్పించడానికి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున మాట్లాడుతూ ఏ సమస్యలైనా ధైర్యంగా ఓపికగా పరిష్కరించుకోవాలని. తొందరపడకుండా జీవితాన్ని సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పార్క్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ప్రమీల, మున్సిపల్ కమిషనర్ రజిత, డిఎస్ఓ రోజా రాణి, డిఎం సంధ్యారాణి, సిడిపిఓ రమాదేవి, సఖి సెంటర్ కోఆర్డినేటర్ రేణుక, ఏసి డిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమము

**అక్కన్నపేట నవంబర్ 26 (ప్రజామంటలు):** తేదీ: 26-11-2022 మరియు 27-11-2022 తేదీలలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమము వున్నది. బూత్ లెవల్ అధికారులు గ్రామాల పోలింగ్ కేంద్రాల వద్ద కూర్చొని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటర్ నమోదు ప్రక్రియ నిర్వహిస్తారు. కావున గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ లు, వార్డు మెంబర్లు మరియు అన్ని పార్టీల రాజకీయ నాయకులు అందరు సహకరించగలరని అక్కన్నపేట మండలము తహసీల్దార్ కోరారు.

## జాతీయ మానవ హక్కుల మండలి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గా యాసారపు కర్ణాకర్

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాలులో జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా కమిటీ అధ్యక్షుడు మిన్నలాపురం జలందర్ ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ అధ్యక్షతన జనగామ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ.... జాతీయ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్, స్టేట్ ప్రెసిడెంట్ ఐలినేని శ్రీనివాస్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీయడం, ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం, ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు దక్కేలా కృషి చేయడం,అన్ని విభాగాల్లో ఆర్టీఐ చట్టాన్ని అమలు జరిగే వరకు చర్యలకై కృషి చేయడం, సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం,మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడం,అవినీతి అక్రమాలపై రాజీ లేని పోరాటం, లీగల్ ప్రొసీజర్ తో పని చేయడం లాంటి ప్రధాన అంశాలపై సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.ఈ సంస్థ రాజకీయ పార్టీలకు గానీ ఎలాంటి ఇతర సంస్థలకు గానీ అనుబంధం కాదు, సంబంధం లేదని స్పష్టం చేశారు.మానవ హక్కులను కాపాడడం, మానవ సంబంధాలు మెరుగుపరచడం, మానవత్వాన్ని పంచడం వంటి ఎజెండాతో ముందుకు పోవడం మా సంస్థ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. జిల్లాలో అన్ని కమిటీలను పూర్తి చేయాలని కోరారు.హన్మకొండ జిల్లా ప్రెసిడెంట్ అసిఫ్ పాషా గ, సిద్దిపేట బాధ్యులు రాజయ్య, ప్రశ్నించే గొంతుక పాము



రఘు హాజరైన ఈ సభలో జిల్లా ఉపాధ్యక్షులుగా బక్క రవి కి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాసారపు కర్ణాకర్, జాయింట్ సెక్రటరీగా గొర్రె దేవదాసు లకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ భద్రయ్య నూతనంగా నియామక పత్రాలు అందించారు. ఈ సమావేశంలో రమేష్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రామచందర్, అంజయ్య, గణేష్ నాయక్, విష్ణు, ప్రశాంత్, ములుగు జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, ఎలకంటి రాజు, జనగామ జిల్లా ప్రజా సంఘాల నాయకులు, ఆర్టీఐ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు.

## మార్వాడి జ్యువెలరీ షాపులను, కార్పొరేట్ వ్యవస్థను వెంటనే రద్దు పరచాలి

- స్వర్ణకార కుటుంబం ఆత్మహత్య....
- రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి...

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో స్వర్ణకార బజారు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి స్వర్ణకార బజారుకు చేరుకొని స్వర్ణకార కుటుంబం ఆత్మహత్య చేసుకున్న సతీష్ కుటుంబానికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... జనగామ పట్టణ స్వర్ణకారుల షాపుల బంద్, ఉప్పుల సతీష్ స్రవంతి భార్య భర్త లిద్దరు వరంగల్ పట్టణంలో స్వర్ణకార వృత్తి చేసుకునే కుటుంబం ఆత్మహత్య చేసుకున్నారని, స్వర్ణకార కుటుంబాలను కాపాడాలని సతీష్ కుటుంబం లాగా కాకూడదని, ఈ కార్పొరేట్ వ్యవస్థ వల్ల స్వర్ణకార వృత్తి పూర్తిగా స్వర్ణవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న స్వర్ణకారులకు ఏమాత్రం పనులు లేకుండా గత సంవత్సరం నుండి ఆరు నెలల కాలం నుండి పూర్తిగా పనులు స్తంభించిపోయానని, పెట్టుబడిదారుల వ్యవస్థ ఎక్కువై రాజస్థానీ, గుజరాతి, కలకత్తా, ముంబై చెన్నై నగరాల నుండి రెడీమేడ్ వస్తువులు తెలంగాణలోని అన్ని మండలాల చిన్నచిన్న పట్టణాల్లో సైతం మార్వాడి షాపులు వెలసి కులవృత్తినివృత్తి నమ్ముకుని జీవిస్తున్న స్వర్ణకారులకు పని లేకుండా పోయిందన్నారు. ఈ కార్పొరేట్ వ్యవస్థను రద్దు పరిచే విధంగా చట్టాన్ని తేవాలని, తెలంగాణలో మార్వాడి షాప్ లను పెట్టకూడదని, ఉన్నవాటిని వెంటనే రద్దు పరచి చట్టాలు తేవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ముఖ్య సలహాదారు నారోజు రామేశ్వరాచారి, పట్టణ




స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఆకోజు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పొన్నోజు రతన్ కుమార్, ఉపాధ్యక్షులు మారోజు ఆనంద్ చారి, జాజాల రత్నం, పొతుకనూరి వెంకటేశ్వర్లు, మాజీ ప్రధాన కార్యదర్శి వలబో చక్రపాణి, చెన్నోజు నగేష్, జకో శ్రీనివాస్, నారోజు గోపి, కట్కోజు రవీందర్, సురేందర్ పానుగంటి నరేష్ కందుకూరి సతీష్, అయిలా గణేష్, సిరికొండ లక్ష్మణ్, మార్చారు జగన్ చారి పానుగంటి వెంకటరమణ, ఉప్పుల కిరణ్, సిరికొండ వెంకటేశ్వర్లు, జకోజు శ్రీధర్ పాల్గొన్నారు.

## ప్రమీలా దేవి మరణం మహిళా లోకానికి తీరని లోటు

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్.

**హుస్నాబాద్ 25 నవంబర్ (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు ఎ. ప్రమీలా దేవి బుధవారం అనారోగ్యంతో మరణించడం పట్ల భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) సానుభూతి సంతాపం ప్రకటించారు. శుక్రవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రమిళదేవి చిన్న తనం నుండి సిపిఐ నిర్వహించే ప్రజా పోరాటాలకు ఆకర్షితులైన ప్రమీళదేవి అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి పేద ప్రజల కొసం తుదిశ్వాస వరకు న్యాయమైన పోరాటలు చేసిన ధైర్యశీలి ప్రమిళ దేవి మరణం మహిళా లోకానికి సిపిఐకి



అత్యంత తీరనిలొటని గడిపె మల్లేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బద్దిపడగ రాజారెడ్డి, కోహెడ కొమురయ్య, అయిలేని సంజివరెడ్డి, ఏగ్గొజు సుదర్శన్ చారి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ మండల అధ్యక్షులు నీలం బాల్ రెడ్డి, రైతు సంఘం పట్టణ కార్యదర్శి కాల్వల ఎల్లయ్య, సిపిఐ మండల నాయకులు పోదిల కుమారస్వామి, మౌటం బాలయ్య, ఇంద్రాల బాలయ్య, భారత జాతీయ మహిళా సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పిల్లి రజిని, మార్కింగ్ ప్రెసిడెంట్ లింగాల మమత, మహిళా సమాఖ్య నాయకురాల్లు జంగ విజయ, ఏలూరి స్వాతి, చెన్నవేని బాలవ్వ, పోగుల నవ్య, పెద్ది నిర్మల, రాయిళ్ళు శోభ, సంతాపం తెలిపారు.

## ఈనెల 27న నానిలపై కార్యశాల పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** సాహిత్య ప్రక్రియలో ఒక భాగమైన నానీలపై ఈనెల 27న నిర్వహించనున్న కార్యశాల పోస్టర్ ను జి. వై. గిరి పౌండేషన్ ఆధ్వర్యంలో బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి శుక్రవారం జనగామలో ఆవిష్కరించారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు బస్వారెడ్డి భవన్ లో జరుగుతుందని పౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. నానీల ప్రక్రియపై తేజ ఆర్ట్స్ క్రియేషన్స్ వ్యవస్థాపకులు కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య అవగాహన కలిస్తారని తెలిపారు. తక్కువ పదాలతో అర్థవంతంగా నానీలను ఎలా సృజించాలో కార్యశాల ఉపయోగపడుతుందని అన్నారు. పౌండేషన్ తరపున ఇటీవల నానీల ప్రక్రియపై ఆరోగ్యకరమైన పోటీలు నిర్వహించామని, ఈ సందర్భంగా బహుమతి ప్రధానం ఉంటుందని వివరించారు. ఈకార్యక్రమంలో అతిథులుగా కవులు, మేధావులు, సామాజిక వేత్తలు లగిశెట్టి ప్రభాకర్, చాపల మహేందర్, పోకల లింగయ్య, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, ప్రొ.వెంకటరాజయ్య, కోడం కుమారస్వామి, పానుగంటి రామమూర్తి, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. కార్యశాలలో



నానీలు రాసిన కవులతో పాటు ఔత్సాహిక కవులు, ఆసక్తి కలిగినవారు పాల్గొని కార్యశాలను విజయవంతం చేయాలని కృష్ణ కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, గజవెల్లి ప్రతాప్, చిలుమోజు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జనగామ జిల్లా కేంద్రంలోని పూసల భవన్ లో ఈనెల 27న నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇర్రి అహల్య తెలిపారు. పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యురాలు చీర రజిత, మోకు భవాని, జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పొన్నాల ఉమా వరలక్ష్మి శ్రీలత.**




## బి.సి. బాలికల గురుకుల పాఠశాల సందర్శించిన వి.ఎస్.ఎఫ్. విద్యార్థి నాయకులు

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఉచిత నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం తీసుకొచ్చిన గురుకుల పాఠశాలలో వసతులు లేవని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ వి.ఎస్.ఎఫ్. రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి కొంద్రా ప్రవీణ్ అధ్యక్షతన జనగామ పెంబర్తిలో ఉన్న బచ్చన్నపేట జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను నాయకులు సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అమలు జరుతున్నయా లేదా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ గురుకుల విద్య పేదలకు ఒక వరం, కావున గురుకులాల్లో సమస్యలు పరిష్కారం కోసం అందరి భాగస్వామ్యం, బాధ్యత అవసరమని, ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ చౌహాన్, రమేష్, అన్వేష్, కార్తిక్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురం శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప నామ స్మరణ

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని బాణాపురం శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో మార్గశిర మాసం మొదటి శుక్రవారం రోజున



అయ్యప్ప నామ స్మరణతో దేవాలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. అయ్యప్ప నామ స్మరణతో అయ్యప్ప మాలధారులు భజనలో పాల్గొనగా దేవాలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ కాసోజు రాజేశ్వరా చార్యుల ఆధ్వర్యంలో ఓరుగంటి సంతోష్ కుమార్ గురుస్వామి జన్మదినోత్సవం సంధర్భంగా పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేసి వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, మాలాధారులు, కాసోజు చిన్నా స్వామి, యాదగిరి సాయిప్రసాద్ స్వామి, ధర్మపురి శ్రీనివాస్ స్వామి, మరికూకుల శ్రీనివాస్ స్వామి, రేవంత్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి అధ్యక్షుల సన్మాన కార్యక్రమం

**అక్కన్నపెట్ నవంబర్ 25 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయిలో నూతనంగా పార్టీ బలోపేతానికి యూవజన విభాగం అధ్యక్షులుగా కామిరెడ్డి క్రాంతి విద్యారి విభాగం అధ్యక్షులుగా గందే చిరంజీవి, సోషల్ మీడియా అధ్యక్షులుగా భూక్య రమేష్ నాయక్ లను అక్కన్నపేట మండల పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి భిలునాయక్, జడ్పీటీసీ భూక్య మంగ,మండల మహిళ విభాగం అధ్యక్షురాలు వెల్డి శోభారాణి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాంరెడ్డి,రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాం, అక్కేన్నపేట మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పుల్లూరి శ్యామ్, మండల యువజన విభాగం అధ్యక్షులు చిట్యాల సంపత్, మండల విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వొద్దిరాల అజయ్, చౌటపల్లి సర్పంచ్ గద్దల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాస శ్రీనివాస్, యువ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిచ్చుకపై బ్రహ్మాస్త్రమా?

**'బెల్టులు' వదిలేసి బేడ బుడగలపై గుడుంబా అస్త్రం**

**లక్షాధికారులను వదిలేసి భిక్షాధికారులపై జులుం**

**ఎక్సైజ్ శాఖ పనితీరు**

**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** మండలంలో వీధికో బెల్ట్ షాపు వెలసి ప్రజల జేబులు గుల్ల చేస్తుంటే, నారీమణులు బెల్టుల తాటతీస్తామని ఓవైపు ఉద్యమం చేస్తుంటే ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్లు మిన్న కుండిపోయారు. కనీస నిబంధనలు పాటించని వైన్స్ ను గాలికి వదిలేసి బేడ బుడగ జంగాల కాలనీలో గుడుంబా తయారు చేస్తున్నట్లు ఆకస్మిక తనిఖీలు చేసి సినిమా పక్కిలో వారికి కౌన్సెలింగ్ చేయడం ఆహ్వానించదగ్గ విషయమే అయినప్పటికీ అంతకుమించి సాగుతున్న బెల్ట్ షాప్ దందాపై కనీసం నామమాత్రమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎక్సైజ్ శాఖ ఉంది అని తెలపడానికి పిచ్చుకపై బ్రహ్మాస్త్రం బేడ బుడగ జంగాల కాలనీలో విస్తృత తనిఖీలు, చట్టపరమైన చర్యలు అని ఉదర గొట్టేస్తున్నారు. అవే చట్టపరమైన చర్యలు కళ్ళ ముందు కనబడుతున్న బెల్టు షాపులకు ఎందుకు వర్తించవని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## గొల్లపెల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ తరగతులు

**గొల్లపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** గొల్లపెల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2022-23 సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ తరగతులు ప్రారంభమైనవి. కళాశాలలో 12 నవంబర్ 2022 రెండో శనివారం నుండి తరగతులు జరుగుచున్నవి. ఓపెన్ టెన్త్ వాళ్ళకి 30 పిసిపి క్లాసులు, ఓపెన్ ఇంటర్ వాళ్లకి 48 పిసిపి క్లాసులు నిర్వహించడం జరుగుతుందని, సైన్స్ గ్రూపు వాళ్లకి డిసెంబర్ నుండి ప్రాక్టికల్ క్లాసులు కూడా నిర్వహించబడును. గొల్లపల్లి కాలేజీలో జాయిన్ అయినా విద్యార్థులు అందరూ తరగతులకు విధిగా హాజరైతే మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉందని, అదేవిధంగా ఈ సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్లో అడ్మిషన్ పొందడానికి గాను చివరి తేదీ నవంబర్ 30 వరకు పొడిగించబడినదని కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య గారు తెలిపారు. మరిన్ని వివరాలకు టిఓఎస్ఎస్ కాలేజీ కోఆర్డినేటర్ నల్లబెల్లి తిరుపతిరెడ్డి 9948059862 ని సంప్రదించగలరని తెలియజేశారు.

## నేషనల్ కాన్స్టిట్యూషన్ డే నిర్వహించిన
# సిద్దార్థ పాఠశాల యాజమాన్యం



**హుస్నాబాద్ నవంబర్ 25 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో ప్రముఖ పాఠశాల శ్రీ సిద్దార్థ హై స్కూల్ లో నేషనల్ కాన్స్టిట్యూషన్ డే ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు కాన్స్టిట్యూషన్ యొక్క ప్రాముఖ్యతను తెలుపడం జరిగింది. పిల్లలు అంబేడ్కర్ నెహ్రూ రూపాలలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాధ సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరిసింహరెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 47, 48 వార్డుల పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బల్దియా చైర్పర్సన్

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 47 వ వార్డ్ టి.ఆర్. నగర్ లో మండల పరిషత్ పాఠశాలలో 35.64 లక్షలతో, 48 వ వార్డ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం స్కూల్ లో 40 లక్షలతో, 9వ



వార్డ్ ధరూర్ క్యాంప్ లో 40 లక్షలతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. అనంతరం టి.ఆర్.నగర్ లో అంగన్ వాడి స్కూల్ ను సందర్శించి పిల్లల పౌష్టిక ఆహారం పరిశీలించి, బస్తీ దవాఖాన ను పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టడం ద్వారా జరిగింది. జి వో 128 ద్వారా తల్లి దండ్రులు, ఎస్ఎంసి ఛైర్మెన్, ఉపాధ్యాయుల కోరిక మేరకు జిల్లా అధికారి తో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు ఇంగ్లీష్ మీడియంద్వారా నేటి విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే అవకాశం ఉంటుందని అన్నారు. అంగన్ వాడి వర్కర్లను టీచర్ లు గా మార్చి జీతాలు పెంచి నాణ్యమైన విద్యను నిరుపేద కుటుంబాల పిల్లలకు అందిస్తున్నాం...నేడు ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నాం అన్నారు .జగిత్యాల నియోజకవర్గం లో నేడు 8 జూనియర్ కాలేజి లను ప్రారంభించుకున్నం అని అన్నారు ...తెలంగాణ రాష్ట్రంలో 1000 కి పైగా గురుకులాల ఏర్పాటు...ప్రైవేట్ కళాశాలలో సైతం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుప్రైమరీ స్కూల్ నుండి మెడికల్ కాలేజీ వరకు అభివృద్ధి కి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు అని అన్నారు.

# దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన దగ్గరే
## మంత్రి తలసాని

**సికింద్రాబాద్ నవంబర్ 25 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అనేకమంది లబ్ది పొందుతున్నారని పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసం వద్ద ఏడుగురికి కళ్యాణలక్ష్మి, మరో ఏడుగురు లబ్ధిదారులకు షాదీ ముబారక్ ల క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శం అయ్యాయని అన్నారు. పేదింటి



ఆడపడుచు పెండ్లికి ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందించే గొప్ప కార్యక్రమంలో దేశంలో ఎక్కడా లేదన్నారు. ఇదే కాకుండా ఆసరా పెన్షన్ క్రింద వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సన్న బియ్యం తో ఉచితంగా మద్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కార్పొరేట్ హాస్పిటల్స్ కంటే మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. గుండె, మోకాళ్ళు ఇతర అవయవాల మార్పిడి వంటి చికిత్సలు ప్రభుత్వ హాస్పిటల్స్ లో జరుగుతున్నాయంటే ఎంత అభివృద్ధి సాధించామో అర్ధం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఉప్పల తరుణి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

**ఎల్.వో.సీ అందజేసిన మంత్రి.**

సనత్ నగర్ కు చెందిన సతీష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పత్రాన్ని (ఎల్.వో.సీ) ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసం వద్ద కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి లతో కలిసి అందజేశారు. సతీష్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం 2.50 లక్షల రూపాయలు మంజూరు కాగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.

# బీజేపీలో చేరిన మర్రి శశిధర్ రెడ్డి

## సనత్ నగర్ కార్యకర్తల్లో నూతనోత్సాహం

**సికింద్రాబాద్ నవంబర్ 25 (ప్రజామంటలు):** మాజీ మంత్రి, మాజీ ఎన్.డీ.ఎం.ఏ. వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి శుక్రవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో పార్టీ చీఫ్ జేపీ నడ్డా స్వయంగా మర్రి శశిధర్ రెడ్డి మెడలో బీజేపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రులు సర్బానంద సోనోవాల్, జి. కిషన్ రెడ్డి, స్టేట్ బీజేపీ చీఫ్ బండి సంజయ్, ఎంపీ. డా .లక్ష్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రాష్ట్ర నాయకురాలు డీ.కే. ఆరుణ లు మర్రిశశిధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మీడియాతో మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ లో పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన ప్రజా వ్యతిరేక ప్రభుత్వం టీ.ఆర్.ఎస్ ను ఇంటికి పంపడం ఒక్క బీజేపీ కే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఉనికి నానాటికి తీసికట్టుగా మారుతోందని, ఆ పార్టీ అధిష్టానం నిర్లక్ష్యంతో పాటు నిన్న , మొన్న పార్టీలోకి వచ్చిన వారి ఒంటెత్తు పోకడలే ఈ దుస్థితికి కారణమని విమర్శించారు.

**సనత్ నగర్ లో సంబరాలు:**

ఢిల్లీలో శుక్రవారం బీజేపీ లో మర్రి శశిధర్ రెడ్డి చేరిన సమాచారం తెలుసుకున్న సనత్ నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. తమ నాయకుడి అడుగుజాడల్లోనే



తాము నడుస్తామని, సనత్ నగర్ లో రాబోవు ఎన్నికల్లో మర్రి శశిధర్ రెడ్డి గెలుపు ఖాయమని వారు అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలంతా త్వరలోనే బీజేపీ లో చేరుతామన్నారు. రాష్ట్రంలో టీ.ఆర్.ఎస్ కు రోజులు దగ్గర పడ్డాయని, వచ్చేది బీజేపీ ప్రభుత్వమే నని పద్మారావునగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అన్నారు.

## పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలనే
# ధ్యేయంగా అధికారులు పనిచేయాలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత అధ్యక్షతన స్థాయిసంఘ సమావేశములు జెడ్పి కార్యాలయములో నిర్వహించబడినవి. ఇట్టి స్థాయి సంఘం సమావేశములో ఇంచార్జి సి..ఇ.ఓ. ఎస్.రామానుజాచార్యులు, జగిత్యాల శాసనసభ్యులు డా. యం. సంజయ్ కుమార్ , జిల్లా పరిషత్ సభ్యులు మరియు సంబదిత శాఖల అధికారులు హాజరైనారు. విద్యా వైద్య ఆరోగ్య స్థాయి సంఘ సమావేశములో శాసన సభ్యులు, జగిత్యాల మాట్లాడుచు తెలంగాణా లోని పది జిల్లాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో చదువు లో వెనక బడి ఉన్నాయని తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన తరువాత (8) జూనియర్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల జగిత్యాల జిల్లాలో మంజూరు కాబడినవని, విద్యార్థుల సంఖ కూడా పెరిగిందని మరియు బి.సి., ఎస్.సి., ఎస్.టి రెసిడెన్సియల్ కళాశాలలను స్థాపించడం జరిగిందని తెలిపినారు. జగిత్యాలకు మంజూరు అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను కరీంనగర్ నిర్వహిస్తున్నందున బి.సి సంక్షేమ అధికారి పై ఆగ్రహం వ్యక్తం చేసినారు. ఇట్టి కళాశాల జగిత్యాల లో నిర్వహించి యుంటే జగిత్యాల విద్యార్థులకు 50% రిజర్వేషన్ ఉండేదని, కరీంనగర్ లో నిర్వహిస్తున్నందున విధ్యార్ధులు నష్ట పోతున్నారని తెలిపినారు. చైర్ పర్సన్ సమావేశానికి హాజరైన అధికారులు మండలాల వారిగా పూర్తి సమాచారముతో రావాలని కోరినారు. కథలాపూర్ జడ్పీటీసీ నాగం భూమయ్య మాట్లడుతూ.... జగిత్యాల ప్రభుత్వ ఆసుప్రతిలో మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆసుప్రతులపై ప్రజలకు నమ్మకం పోయిందని, ముందస్తు అనుమతిలేకుండా స్థాయి సంఘ సమావేశమునకు గైర్హాజరు అయిన జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకుల పైన చర్యలు తీసుకోవాలని, ఇందుకొరకు తెలంగాణా ప్రభుత్వానికి, వైద్య ఆరోగ్య మంత్రి కి జిల్లా ప్రజా పరిషత్, జగిత్యాల తరపున లేఖ వ్రాయాలని కోరినారు. చైర్ పర్సన్ సమావేశములో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు, ముఖ్యమంత్రి మన ఊరు మన బడి కార్యక్రమమును ప్రారభించినారు. ఒక్కో విద్యార్థి పై ప్రభుత్వము రూ.లు. 1,25,000 లు వెచ్చిస్తున్నారు. అలాగే వైద్యం పై మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రం లో మాతా శిశు సంక్షేమ కేంద్రం, మెడికల్ కాలేజ్ ప్రారంభమైనాయి. సాధారణ ప్రసవాలు జరుపటకై ఆదేశాలు ఇవ్వడమైనది. వ్యవసాయం పై మాట్లాడుతూ జిల్లా లోని రైతు వేదికలను రైతులందరు ఉపయోగించుకోవాలని అన్నారు. చేప పిల్లల పెంపకం వలన తెలంగాణ ప్రభుత్వం గంగ పుత్రులను







ఆర్థికంగా ఆదుకుంటుంది అని అన్నారు. సఖి కేంద్రాన్ని అందరు వినియోగించుకోవాలని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మరియు వారికి రక్షణ కల్పించే చట్టాలపై, అవగాహన కల్పించాలని, మరియు గ్రామీణ ప్రాంతాలలో మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా అధికారులు, మహిళా సంఘాల ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి సఖి పై అవగాహన కల్పించాలని కోరినారు. అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య పెంచడానికై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రైతు ఆదాయం ఐదేళ్లలో డబుల్ చేస్తామన్న ప్రధాని
# రైతు ఖర్చులు మాత్రం రెట్టింపు చేశారు

- **విదేశాల్లోని నల్ల డబ్బు వెలికి తీసి ఒక్కొక్కరికి బ్యాంకు అకౌంట్ లో రూ. 15 లక్షలు వేస్తామన్న డబ్బులు ఎక్కడ నరేంద్ర మోడీ..??**
- **రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ సూటి ప్రశ్న**

**హైదరాబాద్ నవంబర్ 25 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ అకుంఠిత దీక్షతో ధాన్యాగారంగా మారిన రాష్ట్రం. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో 65 లక్షల మంది రైతులకు రైతు బంధు ఆర్థిక సాయం అందించాం. రైతుబంధు కింద రాష్ట్రంలో రూ. 57 వేల 901 కోట్ల ఆర్థిక సాయం అందించాం. రైతు బీమా కింద 88,620 మంది రైతులకు రూ. 4,431 కోట్ల క్లేమ్స్ పంపిణీ చేశాం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని, ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో డబుల్ చేస్తామని చెప్పారని, ఇప్పటికి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా మోడీ హామీ నెరవేరనేలేదని వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చొక్కా రెడ్డి సహా పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో రైతుల ఆదాయం డబుల్ సంగతి ఏమోగానీ రైతుల ఖర్చులు మాత్రం రెట్టింపు అయ్యాయని, రైతుల కష్టాలు డబుల్ అయ్యాయని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు మద్దతు ధర ఏమాత్రం పెరగలేదని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో దేశం తిరోగమనంలో పయనిస్తోందని ఆయన అన్నారు. విదేశాల్లో దాచుకున్న నల్ల డబ్బులు వెలికి తీసి దేశంలోని ప్రతి పౌరుని బ్యాంక్ అకౌంట్ లో రూ. 15 లక్షల వేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పి మాట తప్పారని, నయా పైసా కూడా బ్యాంక్ అకౌంట్ లో పడలేదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. దేశ ప్రజల సొమ్మును దోచుకున్న దొంగలకు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఆ దొంగలు విదేశాల్లో తల దాచుకునేందుకు సహకారాన్ని అందిస్తోందని వినోద్ కుమార్ అన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభమైన సంవత్సరం తర్వాత దాన్ని జాతికి అంకితం చేస్తున్నామన్న సాకుతో ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయాలు చేశారని వినోద్ కుమార్ విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆకుంటిత దీక్షతో తెలంగాణ రాష్ట్రం ధాన్యాగారంగా మారిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గత ఎనిమిదేళ్ల కాలంలో రాష్ట్రంలో పంటల ఉత్పత్తి 195 శాతం పెరిగిందని, ఇది దేశ చరిత్రలోనే లిఖించదగ్గ అంశమని అన్నారు. 2014 - 15 సంవత్సరంలో రాష్ట్రంలో కేవలం 68.17 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటల సాగు ఉండగా, ప్రస్తుతం ఒక కోటి 35 లక్షల 60 వేల ఎకరాలకు పంటల విస్తీర్ణం పెరిగిందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు, ఉచితంగా విద్యుత్ అందించిన రాష్ట్ర ప్రభుత్వ కృషివల్లే ఈ ఘనత సాధ్యమైందని వినోద్ కుమార్ తెలిపారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అండగా నిలుస్తోందని, దీంతో రాష్ట్రంలో రైతులు సంతోషంతో ఉన్నారని వినోద్ కుమార్ అన్నారు. గత నాలుగు



నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో 65 లక్షల మంది రైతులకు రైతుబంధు పథకం కింద ఆర్థిక సాయం అందించామని, రైతుబంధు కింద రాష్ట్రంలో రూ. 57 వేల 901 కోట్ల ఆర్థిక సాయం అందించామని వినోద్ కుమార్ వివరించారు. రైతులకు కానీ, వ్యవసాయంపై ఆధారపడిన సంబంధిత వ్యక్తులకు గాని ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు రైతు బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రైతు బీమా కింద 88,620 మంది రైతు కుటుంబాలకు రూ. 4,431 కోట్ల క్లైమ్స్ పంపిణీ చేసినట్లు వినోద్ కుమార్ పేర్కొన్నారు. గులాబీ జెండా నాయకత్వంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కార్య దక్షతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలకు స్థానం లేదని ఈ మేరకు ప్రజలు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారని వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రవిశంకర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ విజయ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన
# ఆల్ఫోర్స్ ఇ టెక్నో విద్యార్థులు

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** విద్యార్థులకు చదువుతో పాటు సోషల్ అవేర్నెస్ ను కల్పించే ఉద్దేశంతో పోలీసు వారి విధులు మరియు వాటి నిర్వహణ తెలియజేయు క్షేత్ర పర్యటనలో భాగంగా ఆల్ఫోర్స్ ఇ టెక్నో




స్కూల్ విద్యార్థులు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ రాము విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ లో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల నష్టాలు, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల నష్టాలు, ఆల్కహాల్ అనాలసిస్ వంటి అంశాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. జగిత్యాల పట్టణ ఎస్.ఐ. బి. సంజీవ్ విద్యార్థులకు రోజువారి జనరల్ డైరీ మరియు రిసెప్షన్, ఎఫ్ఐ ఆర్ నమోదు ప్రక్రియ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ఆయుధాల రికార్డు, వైర్లెస్ సెట్ ఆపరేటింగ్ సిస్టం, నేరాల యొక్క రికార్డులను ఆన్లైన్ చేయడం వాటిని, మహిళల భద్రత సంబంధించి షీ టీమ్స్ నిర్వహణ, వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ కిషోర్, ఎస్సైలు సంజీవ్, ట్రాఫిక్ ఎస్.ఐ. రాము, కానిస్టేబుల్స్ జితేందర్, రమేష్, లకుపతి, ట్రాఫిక్ కానిస్టేబుల్ మురళి లు పాల్గొన్నారు.

## పోచబోయిన శ్రీహరి యాదవ్‌ను అభినందించిన
# సిద్దిపేట జిల్లా పశువైద్య అధికారులు

**సిద్దిపేట నవంబర్ 25 (ప్రజామంటలు):** శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ లోని జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జిల్లా పశు వైద్యాధికారి జగత్ కుమార్ రెడ్డి, సిద్దిపేట డివిజన్ ఏ.డి రవికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడిజిల్లా పర్సన్ ఇంచార్జి (చైర్మన్) గా మరోసారి పదవి బాధ్యతలు స్వీకరించిన పోచబోయిన శ్రీహరి యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు. అనంతరం జేడీ



మాట్లాడుతూ.... సిబ్బందితో, గొల్ల కురుమలతో, గొఱ్ఱెల కాపరులతో స్నేహపూర్వకంగా ఉండే శ్రీహరి యాదవ్ ఇంకా ఉన్నత స్థితికి ఎదుగాలని అభినందించారు. శాఖా పరంగా అన్నివిధాల సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ.... మీ ఆధారభిమానంను కాపాడుకుంటానని, అందరం సమిష్టిగా ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు అందరికి అందేలా కృషి చేద్దామని, పశు సంపద వృద్ధికి సమన్వయము తోముందుకు పోదామన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు మాదాసు వేణు, ఇ. శ్రీకాంత్ రెడ్డి, బి. విజయ్ భార్గవ్, జె. శ్రీనివాస్, పి. విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో వివిధ హెూదాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టెంపుల్స్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వంను కోరినట్లు తెలంగాణ పెన్షనర్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా టీ ఎన్జీవో భవన్ లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. గురువారం భద్రాచలం లోని తానీషా కళ్యాణ మండపంలో తెలంగాణ పెన్షనర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు,టెంపుల్స్ పెన్షనర్స్ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో 33 జిల్లాలోని దేవాలయాల్లో పనిచేసి రిటైర్ అయిన పెన్షనర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాలయాల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వంను తీర్చాలని కోరారని ఆ సమావేశంలో పాల్గొన్న జగిత్యాల పెన్షనర్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఆలయ అధ్యక్షుడు శంకరయ్య,యాదాద్రి ఆలయ అధ్యక్షుడు యాదగిరి, వేములవాడ అధ్యక్షుడు శంకరయ్య, వివిధ దేవాలయాల పదవీ విరమణ పొందిన పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

**ఎల్కతురి నవంబర్ 25 (ప్రజామంటలు):** భారత ఎన్నికల సంఘం సూచనతో నేడు, రేపు అనగా నవంబర్ 26 మరియు 27 తారీకులలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా హుస్నాబాద్ నియోజకవర్గ సహాయ ఓటరు నమోదు అధికారి/ తహసీల్దార్ జి. రవీందర్ రెడ్డి, ఎల్కతుర్తి ఈరోజు తెలియజేశారు. ప్రస్తుతం ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నడుస్తుందని, 09నవంబర్ 2022 తారీఖు నాడు కొత్త ఓటరు ముసాయిదా జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించిందని, కావున బి ఎల్ వో ల దగ్గర ఉన్న ఇట్టి జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు. జనవరి 01. 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు అందరూ ఓటరుగా నమోదు కావాలని , అలాగే వివాహం ద్వారా కొత్తగా హుస్నాబాద్ నియోజకవర్గానికి వచ్చిన కోడలు లు కూడా ఓటరుగా నమోదు కావాలని , అంతేకాకుండా జాబితాలో తప్పిపోయిన వారికి కూడా ఇది తగిన అవకాశమని ఆయన తెలియజేశారు ఓటరుగా నమోదు కావడానికి ఫారం -6 ద్వారా , ఓటర్ జాబితా నుంచి మరణించిన వారి పేరు తొలగించడానికి ఫారం- 7 ద్వారా , జాబితాలో సవరణలను మరియు అదే నియోజకవర్గం లో ఒక పోలింగ్ పరిధి నుండి మరొక పోలింగ్ పరిధి కి పేరు మార్పిడి కొరకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, సెల్ ఫోన్ లో (%https://Nvsp.in%) లేదా ఓటర్ హెల్ప్ లైన్ ఆప్ ద్వారా కూడా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని లేదా అందుబాటులో కల బిఎల్ఓ వద్ద కల ఫార్మ్స్ ద్వారా డిసెంబర్ 08. 2022 లోపు జాబితాలో పేరు లేని వారందరూ విధిగా తమ బాధ్యతగా ఓటరుగా నమోదు కావడానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.



# వీరసింహారెడ్డి జై బాలయ్యపాటకు ఫిదా

నటసింహ నందమూరి బాలకృష్ణ మరియు క్రాక్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ వీరసింహా రెడ్డి సంక్రాంతి సందర్భంగా విడుదల కాబోతున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే 'వీరసింహా రెడ్డి' ఫస్ట్ లుక్ – టైటిల్ టీజర్ మరియు ఇతర ప్రత్యేక పోస్టర్లు మంచి స్పందన తెచ్చుకున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఫస్ట్ సింగిల్ 'జై బాలయ్య' మాస్ ఆంథమ్ ని రిలీజ్ చేయడంతో మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించారు మేకర్స్. 'రాజసం నీ ఇంటి పేరు.. పౌరుషం నీ ఒంటి పేరు.. నిన్ను తలచుకున్న వారు.. లేచి నిల్చొని మొక్కుతారు.. అచ్చ తెలుగు పౌరషాల రూపం నువ్వయ్యా.. అలనాటి మేటి రాయలోరి తేజం నువ్వయ్యా..' అంటూ సాగిన 'జై బాలయ్య' సాంగ్ శ్రోతలను ఆకట్టుకుంటుంది. హీరో పాత్రని ఎలివేట్ చేస్తూ సాగిన ఈ పాటలో నటసింహం రాజసం చూపించారు. మాస్ లీడర్ గా వైట్ అండ్ వైట్ లో బాలయ్య ఆకట్టుకున్నారు. జై బాలయ్య సాంగ్ కి ఎస్ థమన్ ట్యూన్ సమకూర్చారు. ఇది 'ఒసేయ్ రాములమ్మ' టైటిల్ ను గుర్తు చేస్తుండటం గమనార్హం. 'తిప్పు సామీ కోర మీసం.. తిప్పు సామీ ఊరి కోసం.. అగ్గి మంటే నీ ఆవేశం.. నిన్ను తాకే దమ్మున్నోడు లేనే లేడయ్యా.. ఆ మొలతాడు కట్టిన మొగోడింకా పుట్టలేదయ్యా..' అంటూ లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి నందమూరి ఫ్యాన్స్ ను ఆకట్టుకునే సాహిత్యం అందించారు. సింగర్ కరీముల్లా హుషారుగా ఈ గీతాన్ని ఆలపించారు. లిరికల్ వీడియో మాదిరిగా కాకుండా ఒక కవర్ సాంగ్ లా 'జై బాలయ్య' మాస్ ఆంథంని అందించారు. తమన్ సైతం వైట్ అండ్ వైట్ ధరించి కాలు కదిపారు. ఈ పాటకు శంకర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసారు. జన సమూహాల మధ్య దేవాలయాల పరిశరాలలో ఈ పాటని చిత్రీకరించారు. రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ నిర్వహించగా.. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేశారు. నవీన్ నూలి ఎడిటింగ్ విభాగం చూసుకున్నారు.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని – వై రవిశంకర్ లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చందు రావిపాటి దీనికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఇందులో బాలకృష్ణ సరసన శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ గా నటిస్తుండగా.. వరలక్ష్మి శరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తోంది. లాల్ – నవీన్ చంద్ర – రాజీవ్ కనకాల ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. చంద్రిక రవి స్పెషల్ సాంగ్ చేసింది. సంక్రాంతి స్పెషల్ గా ప్రేక్షకుల ముందుకురాబోతున్న 'వీరసింహా రెడ్డి' సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.

## ఆకట్టుకుంటున్న
# తేజ హనుమాన్ టీజర్

సాధారణంగా యువ హీరోలు రొటీన్ ఫార్ములాతో కెరీర్‌ను మొదలుపెడుతుంటారు. ఇలా కెరీర్ షురూ చేసిన వారిలో సక్సెస్ అయిన వాళ్లు కొందరు, సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నవారు మరికొందరు. కానీ కొందరు యాక్టర్లు మాత్రం కెరీర్‌ను డిఫరెంట్‌గా ప్లాన్ చేసుకుని.. ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి వారి జాబితాలో ముందువరుసలో ఉంటాడు యువ నటుడు తేజ సజ్జ తేజ సజ్జ చైల్డ్ ఆర్టిస్టుగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి.. ప్రస్తుతం హీరోగా తనను తాను నిరూపించుకునే పనిలో ఉన్నాడు. తేజ సజ్జ చేస్తున్న సినిమాలు గమనిస్తే.. ఇతడు కెరీర్‌ను పక్కాగా ప్లాన్ చేసుకున్నట్టు అర్థమవుతుంది. మొదట సమంత ప్రధాన పాత్రలో నటించిన ఓ బేబి చిత్రంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించాడు తేజ సజ్జ . ఈ సినిమాలో తేజ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఆ తర్వాత హీరోగా తొలిసారే ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో ప్రయోగాత్మక సినిమా జాంబిరెడ్డిలో నటించాడు. ఈ మూవీ కూడా డిఫరెంట్ కథాంశం కావడంతో చాలా మంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. సోలో హీరోగా తేజ సజ్జకు మంచి బ్రేక్ ఇచ్చింది. ఇపుడు రెండోసారి ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో హనుమాన్ సినిమాతో వస్తున్నాడు.ఇప్పటికే విడుదలైన టీజర్ పాన్ ఇండియా ప్రేక్షకులను సైతం ఆకట్టుకునే విజువల్స్ తో సాగుతుంది. తేజ సజ్జ కెరీర్ లాన్ కోసం పక్కా రూట్ మ్యాప్ ఎలా క్రియేట్ చేసుకున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క టీజర్‌తో క్లారిటీ వచ్చేస్తుందంటున్నారు సినీ జనాలు



## ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం ..
# అందరికీ నచ్చే సినిమా

అల్లరి నరేష్, ఆనంది జంటగా ఎ.ఆర్.మోహన్ దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. శుక్రవారం సినిమా విడుదలయ్యింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌లో నరేష్? మాట్లాడుతూ 'ఇదొక హానెస్ట్ సినిమా. మన చుట్టూ జరిగే కథ. గిరిజన గ్రామాల్లోని ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారనే రియల్ స్టోరీ ఆధారంగా దీన్ని రూపొందించాం. ఔట్‌పుట్ చూశాక చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. థియేటర్ నుంచి బయటికి వస్తూ శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ గురించి, అబ్బూరి రవి డైలాగ్స్ గురించి మాట్లాడుకుంటారు. కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాం' అన్నాడు. 'మెసేజ్‌తో పాటు అందరికీ అవగాహన కల్పించే విధంగా ఉంటుంది. కనక లక్ష్మి పాత్ర ఇచ్చిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్' అని చెప్పింది ఆనంది. దర్శకుడు మాట్లాడుతూ 'లైఫ్‌లో ఈ సినిమా నాకు చాలా ఇంపా÷–టం్గ÷ంట్. ఇందులో మేం చూపించిన విధంగా ఇంకా చాలామంది బతుకుతున్నారు. వాళ్ల జీవితాన్నే స్క్రీన్‌పై చూపిస్తున్నాం. ఇదంతా మేం చేసిన టీమ్ వర్క్. మంచి కంటెంట్‌తో వస్తోన్న ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్ స్టార్ట్ చేసి, ఇంత మంచి కథతో నిర్మాతగా పరిచయం అవుతున్నందుకు హ్యాపీగా ఉంది అన్నారు నిర్మాత రాజేష్ దండా. షానీ, కొమురం, శ్రీ తేజ్, చోటా కె ప్రసాద్, అబ్బూరి రవి, శ్రీ చరణ్ పాకాల పాల్గొన్నారు.





## ఘోస్ట్ చిత్రం
# స్టన్నింగ్లుక్ విడుదల

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ టైటిల్ రోల్ చేస్తున్న చిత్రం ఘోస్ట్. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి శ్రీని దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ ఫిల్మ్‌గా వస్తున్న ఈ మూవీ నుంచి మేకర్స్ స్టన్నింగ్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఘోస్ట్ మొదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తయింది. శివరాజ్‌కుమార్ టీం భారీ స్థాయిలో ఎ÷–లాన్ చేసిన సెకండ్ షెడ్యూల్ డిసెంబర్ లో మొదలుకానుంది. శివరాజ్‌కుమార్ ఇంటెన్స్ లుక్‌తో పాన్ ఇండియా కథాంశంతో రాబోతున్న ఈ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు. శివరాజ్‌కుమార్ తెలుగులో నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషించిన గౌతమి పుత్ర శాతకర్ణి చిత్రంలో అతిథి పాత్రలో నటించారు. కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్, నందమూరి తారకరామారావు కుటుంబానికి మంచి అనుబంధం ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరు లెజెండరీ యాక్టర్ల కుమారులుగా శివరాజ్‌కుమార్, నందమూరి బాలకృష్ణ నటవారసత్వంతోపాటు అనుబంధాన్ని కూడా కొనసాగిస్తున్నారు

## ఇంటింటి
# రామాయణం టీజర్ విడుదల

కొన్ని రోజుల క్రితం తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఇంటింటి రామాయణం ప్రాజెక్ట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. రాహుల్ రామకృష్ణ లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ మూవీ టీజర్ మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంతో సురేష్ నరెడ్ల దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. విలేజ్‌లో వివిధ పాత్రల మధ్య నడిచే ఫన్ అండ్ కూల్ ఎలిమెంట్స్‌తో ఇంటింటి రామాయణం సినిమా సాగనున్నట్టు టీజర్‌తో చెప్పేశాడు దర్శకుడు. టీజర్‌తో సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో నరేష్, నవ్య స్వామి, గంగవ్వ, బిత్తిరి సత్తి కీలక పాత్రలు పోషిస్తున్నారు. విలేజ్ డ్రామానేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మారుతి ఎ÷ఎజ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా.. నిర్మాత నాగ వంశీ, ఆహా సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఈ వెబ్ ప్రాజెక్ట్‌కు కళ్యాణ్ మాలిక్ సంగీతం అందిస్తున్నారు.

# రణస్థలి ప్రీ రిలీజ్ ఈవెంట్

ధర్మ, అమ్ము అభిరామి, చాందిని రావు లీడ్ రోల్స్‌లో పరశురాం శ్రీనివాస్ రూపొందించిన చిత్రం 'రణస్థలి'. సురెడ్డి విష్ణు సమర్పణలో అనుపమ నిర్మించారు.అన్నపూర్ణ సంస్థ ద్వారా విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి అశ్వనీదత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 'మాకు గురు సమానులైన విజయ పిక్చర్స్ వెంకటరత్నం గారి అబ్బాయి విష్ణు.. సినిమా రంగంలోకి రావడం సంతోషంగా ఉంది. తను నిర్మించిన ఈ మూవీ ట్రైలర్‌లోని కొన్ని సీన్స్ చూస్తుంటే 'ఇంద్ర' సినిమా గుర్తొస్తోంది. సినిమా విజయం సాధించాలని కోరుతున్నా' అన్నారు. వీడియో బైట్ ద్వారా టీమ్‌ను విష్ చేశారు పూరి జగన్నాథ్. అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు థ్యాంక్స్ చెప్పారు హీరో హీరోయిన్స్. 'పూరి జగన్నాథ్ స్ఫూర్తితో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా తీశా' అన్నాడు దర్శకుడు. 'అన్ని రకాల కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సినిమా ఇది' అన్నారు నిర్మాతలు.



## చలనచిత్రోత్సవంలో
# అఖండ స్క్రీనింగ్

నందమూరి అభిమానులను ఖుషీ చేసే అప్‌డేట్ వచ్చేసింది. బాలకృష్ణ కెరీర్‌లో వన్ ది స్పెషల్ మూవీగా నిలిచింది అఖండ. ఈ బ్లాక్ బస్టర్ మూవీ గోవాలో జరుగుతున్న 53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో స్క్రీనింగ్ అయింది. ఈవెంట్‌లో సినిమా హీరో బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. ఈ ముగ్గురు థంబ్స్ అప్ సింబల్ చూపిస్తూ కెమెరాకు ఫోజులిచ్చారు. ఈ ఫొటో ఇపుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ చిత్రంలో బాలకృష్ణ డ్యుయల్ రోల్‌లో నటించాడు. అఖండ బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అఖండ విజయంలో కీ రోల్ పోషించింది. ఈ మూవీలో ప్రగ్యా జైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. శ్రీకాంత్, పూర్ణ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 28న చలన చిత్రత్సోవాలు ముగియనున్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com